నవతెలంగాణ
వరంగల్
1
బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com



అంగన్‌వాడీలకు రూ.18 వేల వేతనం చెల్లించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి
- కలెక్టర్ సత్యశారదకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-వరంగల్

ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్‌వాడీ సెంటర్‌లను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్ల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీలకు రూ.18 వేల వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కాసు మాధవి మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఐసీడీఎస్‌లో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పని చేస్తున్నారని వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలన్నారు. ఐసీడీఎస్‌ను సంస్థాగతం చేయాలని డిమాండ్ చేసారు. అస్సెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అంగన్‌వాడీలకు రూ.18 వేల వేతనం చెల్లించాలని, ప్రతినెలా 1వతేదీన వేతనం చెల్లించాలని, పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలని, మొబైల్ అంగన్‌వాడీసెంటర్లను రద్దు చేయాలని, మంత్రి సీతక్క హామీ మేరకు పదవీ విరమణ అయిన టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్‌గా చెల్లించా లని, ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్స్‌ను చెల్లించాలన్నారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌శాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తోపుచర్ల రాజేశ్వరి, రజిత, రేణుక, లక్ష్మీ భవాని, యమున, స్వరూప, భారతి, పద్మ సరిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లోరూ. 26 వేలు ప్రత్యేక పద్దు ప్రకటించాలి

- స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ధర్నా



నవతెలంగాణ-వరంగల్

మార్చి 19న ప్రవేశపెడుతున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్‌లో మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక పద్దు ద్వారా రూ.26 వేల కనీస వేతనం ప్రకటించి అమలు చేయాలని, వరంగల్ కార్పొరేషన్‌లో పెండింగ్ స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 18న వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికులు మహా ధర్నా నిర్వహించారు. ఈధర్నాకి సీఐటీయూ మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను ప్రకాష్, అధ్యక్షత వహించగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. ధర్నా అనంతరం ఏసీ, సీఎంహెచ్‌ఓలకు 9 డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇవ్వగా, సిఐటియు యూనియన్ లీడర్లతో ఏసీ, సీఎంహెచ్‌వోలు చర్చలు జరిపారు. అధికారులు, యూనియన్ నాయకులతో జరిపిన చర్చల్లో కాల పరిమితితో కూడిన టైం బాండ్ ఒప్పందాలు చేశారు. ఈ ధర్నా సందర్భంగా అధికారులతో జరిగిన చర్చల్లో పరిష్కరిస్తామన్న సమయానికి పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక పనుల బంద్ కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వరంగల్ జిల్లా నాయకుడు సింగారపు బాబు, యాస బాబు, సింగారపు కృష్ణ, సందెల భిక్షపతి, జీవన్, సువర్ణ, శ్రీలత, రాధిక పాల్గొన్నారు.

కృత్యాధార పద్ధతి విద్యార్థులకు మేలు జరుగుతుంది

- ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్.


నవతెలంగాణ-సంగెం



కృత్యాధార పద్ధతి విద్యార్థులకు బోధించడం వారికి మేలు జరుగుతుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పి.మధుసూదన్ అన్నారు. ట్రస్మా (వడుప్సా), సైన్స్ అకాడమీ, టెక్ మహేంద్ర ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు 4 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. మంగళవారం ఉర్సుగుట్ట వద్ద గల జేఎస్ఎం పాఠశాలలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కృత్యాధార పద్ధతితో విద్యార్థులకు బోధించడం, వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు తమకు అందుబాటులో ఉన్న వస్తువులతో బోధించడం విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ట్రస్మాకే సాధ్యమైందని ధీమా వ్యక్తం చేశారు. శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులు వారు నేర్చుకున్న శిక్షణ పద్ధతులతో బోధించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. ఈశిక్షణ కార్యక్రమానికి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్‌గా పి.స్రవంతి, రిసోర్స్ పర్సన్స్‌గా డాక్టర్ తుర్కీ, డాక్టర్ రేవతి, డాక్టర్ సత్యానంద్, అబూబకర్, అమీర్‌లు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ టామీ, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు సురేష్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ పంచకం నర్సయ్య, వర్ధన్నపేట మండల జోన్ ప్రధాన కార్యదర్శి హరికుమార్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, 60 మంది సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలే లక్ష్యం దిశగా సిద్ధమవ్వాలి

నవతెలంగాణ-నెక్కొండ



పదో తరగతి ఫలితాల్లో 10 పాయింట్లకు 10 పాయింట్లు సాధించే లక్ష్యం దిశగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవ్వాలని విద్యోద య పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జున రెడ్డి అన్నారు. పాఠశా లలో మంగళవారం జరిగిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో నాగార్జున్‌రెడ్డి మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అనుభవాలను చెప్పారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చల్లా పారిజాతం, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎండీ.షరీఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జయ నర్సింగ్ కాలేజీ సీజ్

నవతెలంగాణ-వరంగల్



గత మూడేళ్ళ గా మున్సిపల్ కార్పొరేషన్‌కు బకాయి పడి ఆస్తి పన్ను రూ. 44 లక్షలు చెల్లించని కారణంగా కమిషనర్ ఆదేశాల మేరకు హన్మకొండలోని జయ నర్సింగ్ కాలేజీని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈసందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ జయ నర్సింగ్ కళాశాల యాజమాన్యం కోర్టులో కేసు కొనసాగుతుందని చెబుతూనే నర్సింగ్ కళాశాలను నడుపుతున్నారని గుర్తించిన బల్దియా పన్నుల అధికారులు బకాయి పడి ఉన్న పన్నులు చెల్లించాలని కోరుతూ రెడ్ నోటీస్ జారీ చేయడం జరిగిందని, అయినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో మంగళవారం ఉదయం నర్సింగ్ కళాశాల విద్యార్థులను సిబ్బందిని బయటికి పంపించి కళాశాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. బల్దియాకు చెందిన అధికారులు గత వారం రోజులుగా ప్రాపర్టీ టాక్స్ చెల్లింపు విషయంలో ఇప్పటికే సుమారు 356 ప్రాపర్టీలను సీజ్ చేయడం జరిగిందని, నగర ప్రజలు ప్రాపర్టీ, నల్లా బకాయి వెంటనే చెల్లించాలని అధికారులు కోరారు. ఈకార్యక్రమంలో ఆర్‌వో యూసుఫోద్దిన్, ఆర్‌ఐలు సురేష్, రజని, భరత్ చంద్ర, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'దేవాదుల' కల నెరవేరేనా.. ?


- బడ్జెట్‌లో నిధులు కేటాయించేనా ?
- రూ.4,502 కోట్లు.. 21 ఏండ్లుగా నాన్సుడే..
- రూ.4 వేల కోట్లు కేటాయించాలి
- సీపీఐ (ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా వరప్రసాదాయిని దేవాదుల ప్రాజెక్టు పూర్తి కోసం రూ.4,502 కోట్ల నిధులు అవసరమవుతుండగా, బుధవారం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఈ నిధులు కేటాయిస్తారన్న ఆశాభావంలో జిల్లా రైతాంగం వున్నారు. 2004లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తే 5.56 లక్షల ఎకరాలకు సాగునీరందే అవకాశముంది. దేవాదుల ప్రాజెక్టు పనులు చేపట్టి 21 ఏండ్లు గడిచినా నేటికీ ప్రాజెక్టు పనులను పూర్తి చేయకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో తెలంగాణ ఉద్యమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా వేదికగా మారింది. అయినా దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడంలో గత పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం సైతం దేవాదుల ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టుకు అత్యధిక నిధులు కేటాయించి పూర్తి చేయడం గమనార్హం. ఈ విషయంలో నాడు ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులెవరూ పెదవి విప్పకపోవడం విస్మయాన్ని కలిగించింది. తొలుత రూ.6 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం 2017 నాటికి రూ.13,445 కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు రూ.14 వేల 188 కోట్లు ఖర్చు చేశారు. తాజాగా ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.18 వేల 500 కోట్లకు పెరిగింది.

● మంత్రి ఉత్తమ్ మాట నిలబెట్టుకునేనా..?

బడ్జెట్‌కు ముందు మంగళవారమే హన్మకొండ జిల్లా దేవన్నపేట పంప్‌హౌజ్‌ను సందర్శించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దేవాదుల ప్రాజెక్టు మూడు దశలను పూర్తి చేయడానికి రాష్ట్ర



ప్రభుత్వం కట్టుబడి వుందని ప్రకటించారు. ఈ ప్రకటన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు బడ్జెట్‌లో 'దేవాదుల'కు అత్యధిక నిధులు కేటాయిస్తారన్న ఆశలు చిగురించాయి. బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయిస్తారనే విషయం బడ్జెట్ ప్రవేశపెడితే బహిర్గతమయ్యే అవకాశముంది.

● మూడో దశలో తీవ్ర జాప్యం

దేవాదుల ప్రాజెక్టు మొదటి, రెండో దశల్లో పంప్‌హౌజ్‌లు, పైప్‌లైన్‌లు, కాలువల నిర్మాణం పూర్తయినా, మూడో దశలో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. మూడో దశలో ప్రధానంగా జనగామ జిల్లాలో జరుగుతున్న పనుల్లో సాంకేతిక సమస్యలతోపాటు భూ సేకరణలోనూ తీవ్ర జాప్యం జరిగింది. మూడో దశలో మూడో ప్యాకేజీలో రామప్ప-సలివాగు మధ్య టన్నెల్ పనులకు సంబంధించి ప్రమాదం సంభవించి కార్మికులు మృతిచెందడంతో చాలా ఏళ్లు మూడో ప్యాకేజీ పనులు నిలిచిపోయాయి. దీంతో ప్రాజెక్టు అంచనా వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయింది. రామప్ప-దేవన్నపేట వరకు టన్నెల్ పనులు మందకోడిగా జరిగాయి. భూసేకరణలోనూ తీవ్ర జాప్యం జరిగింది. 33 వేల 415 ఎకరాలకుగాను 30 వేల 629 ఎకరాల భూమిని ఇప్పటికే సేకరించారు. మరో 2,786 ఎకరాలను సేకరించి కాంట్రాక్టర్లకు అప్పగిస్తే త్వరితగతిన పనులు పూర్తయ్యే అవకాశముంది.

● రూ.4,502 కోట్లు అవసరం..

దేవాదుల ప్రాజెక్టు మూడో దశలో పనులను పూర్తి చేయడానికి మరో రూ.4,502 కోట్ల నిధులు అవసరం. ఈ నిధులను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ప్రవేశపెడితే ఈ ప్రాజెక్టు పూర్తయి హన్మకొండ, జనగామ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్ జిల్లాల్లోని పంటలు సస్యశ్యామలమయ్యే అవకాశముంది.

● చెరువులకు గోదావరి జలాలు

దేవాదుల ప్రాజెక్టు కింద 1,264 చెరువులున్నాయి. వీటిని గోదావరి జలాలతో నింపడం ద్వారా పంటలకు సాగునీరందిస్తున్నారు. దేవాదుల ప్రాజెక్టు మొదటి దశ, రెండో దశలో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం పూర్తయినా, పంట కాలువల నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో చెరువులకు గోదావరి జలాలను తరలించడం ద్వారా పంటలకు సాగునీరందించే ప్రక్రియను నీటిపారుదల శాఖాధికారులు అమలు చేశారు.

● రూ.4 వేల కోట్లు కేటాయించాలి



దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేల కోట్లు కేటాయించాలి. మొదటి, రెండో దశల్లో డిస్ట్రిబ్యూటరీ నుండి పంట కాలువల నిర్మాణం వరకు పూర్తి చేయాలి. మూడో దశలో వివిధ ప్యాకేజీలలో వున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి. సుమారు 2 వేల ఎకరాల భూ సేకరణను కూడా సత్వరమే పూర్తి చేయాలి. కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి.

– జి.ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి, సీపీఐ (ఎం),హన్మకొండ జిల్లా

వరంగల్ అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్రంలో రెండవ రాజధాని అని చెప్పుకుంటున్న వరంగల్‌లో అభివృద్ధి దిశలో ముందుకు వెళ్లాలంటే శాసనసభ బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని నగర ప్రజలు అనుకుంటున్నారు. ముఖ్యంగా స్థానిక మంత్రితో పాటు ముఖ్యమంత్రి వరంగల్ నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళలకు కుటీర పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసి వారికి అవసరమైన మెటీరియల్‌ను అందిస్తే మహిళలు ఉపాధి అవకాశాలు పొంది మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. విమానాశ్రయంలో భూనిర్వాసితులకు పరిహారం చెల్లించి విమానాశ్రయ ఏర్పాటు పనులు త్వరితగతిన ప్రారంభించి స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. దళిత గిరిజన కాలనీలో ఇప్పటివరకు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ప్రత్యేకమైన నిధులు కేటాయించి స్మశానవాటికలలో నీటి వసతి కల్పించడంతోపాటు స్మశానవాటికలు కబ్జాలకు గురి కాకుండా ప్రహరీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు కేటాయించాలి. వర్షాకాలం వచ్చిందంటే నగరం వరద ముంపుకు గురవుతున్నది. ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న అండర్ డ్రైనేజీ త్వరితగతిన పనులు పూర్తి చేసి నగరాన్ని వరద ముంపుకు గురికాకుండా చూడాలి. మహిళలకు ప్రతినెల రూ.2500 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు అమలు చేయాలి. అదే విధంగా రూ.500కు గ్యాస్ సిలిండర్ తప్పకుండా అందించాలి.

హామీలను అమలు చేయాలి



శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలు చేయాలి. అదేవిధంగా పదివేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. గ్రామాలతో పాటు పట్టణంలోని నిరుపేదలకు ఉపాధి హామీ పథకం అమలు చేయాలి.

-నలిగంటి రత్నమాల, ఐద్వా నాయకురాలు

కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



పట్టణాలలో ఉంటున్న మహిళలు ఇంటి వద్దనే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు సుమారు రూ.ఐదు నుండి రూ.600 వరకు సంపాదించుకొనుటకు, మెటీరియల్ కోసం నిధులను, కుటీర పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి.

-ఈర్ల కుమార్, ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత వరంగల్

251 మంది ఆజాంజాహిమిల్లు కార్మికులు అజాం జాయి స్థలంలోనే 250 గజాల స్థలాన్ని కేటాయించాలి.



మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణికి మాతృ వియోగం

- నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎమ్మెల్యేలు చల్లా, పెద్ది

నవతెలంగాణ-సంగెం

మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ పసునూరి సారంగపాణి తల్లి లచ్చమ్మ సోమవారం మృతి చెందగా స్వగ్రామమైన కాపులకనపర్తిలో వారి నివాసంలో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం లచ్చమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ

లోహిత గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బొమ్మగాని రవీందర్ గౌడ్, బొమ్మెర సాయిలు కొద్ది రోజులక్రితం మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా మృతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామనిన్నారు. ఈకార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, గూడ సుదర్శన్‌రెడ్డి, పూలుగు సాగర్‌రెడ్డి, చింతిరెడ్డి బుచ్చిరెడ్డి, సుతారి బాలకృష్ణ, దోనికల మల్లయ్య, దుపటి సమ్మయ్య, పూజారి గోవర్ధన్, గుండేటి బాబు, బుక్క మల్లయ్య, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో ఇస్లావత్‌తండా..!

- వెలగని విద్యుత్ దీపాలు
- పనిచేయని చేతి పంపులు
- పట్టించుకోని ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అనే నానుడి ఉంది.. కాని రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో పాలన అస్తవ్యస్తంగా తయారైంది. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించారు. పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండాలో విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో అంధకారం నెలకొంది. ఇస్లావత్ తండా పరిధిలోని ధరంసోత్ తండా, భూక్యా తండా, మూడు చక్రాంతండా, మూడుబిచార్యి తండా, మంగళిబోడు తండాలలో విద్యుత్ దీపాలు వెలగక చీకట్లో మగ్గుతున్నారు. రాత్రి పూట చీకట్లో ఏదైనా పురుగులు, విష కీటకాలు, పాములు, తేళ్ళు కుడితే ప్రాణాలకే ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది. దీంతో పాటు ఆయా తండాల్లో ఉన్న చేతి పంపులు (బోర్లు) పనిచేయడం లేదు. ఎండాకాలంలో తీవ్ర నీటి ఎద్దడి కారణంగా స్థానికులు అనేక ఇబ్బందులు పడు తున్నారు. మిషన్ భగీరథ నుంచి కూడా సక్రమంగా నీరు రావడం లేదు. పర్యవేక్షణ చేయాల్సిన ప్రత్యేక అధికారులు మాత్రం ఉద్యోగ బాధ్యతలు తప్ప,





పాలనాపరమైన చర్యలు తీసుకోవడం లేదని స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పాటు గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కోసం ట్రెజరీ అకౌంట్‌లో నయాపైసా కూడా లేదనే చర్చ జరుగుతోంది. ప్రత్యేక అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళు న్నారు. స్థానికంగా ఉండే పంచాయతీ సిబ్బంది తమతమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారు. గడువు ముంచుకు వస్తున్నా ఇంటి పన్ను వసూలు చేయడంపై దృష్టి సారించడం లేదని తెలుస్తోంది. ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇన్‌ఛార్జ్‌గా కొనసాగుతున్నారు. ప్రత్యేక అధికారి సైతం ఇస్లావత్ తండా గ్రామం వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. గిరిజన తండాలు పంచాయతీలుగా మారాయి తప్ప అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు అయి పోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఇస్లావత్ తండా పంచాయతీ పరిధిలోని తండాల్లో విద్యుత్‌దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఎండాకాలం దృష్ట్యా చేతి పంపులకు మరమ్మత్తు పనులు చేయించి తాగు నీరు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పూర్తి స్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమించి ఇస్లావత్ తండా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి విషయంపై ఎంపీవో పాక శ్రీనివాస్‌ను నవతెలంగాణ ఫోన్‌లో వివరణ కోరగా ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆయా తండాల్లో తాగునీటి సమస్య అసలే లేదని కొరత లేకుండా ముందస్తుగానే చర్యలు తీసుకున్నామని చెప్పారు. అలాగే వీధి దీపాల సమస్య లేకుండా పంచాయతీ కార్యదర్శి ద్వారా వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసు కుంటామని చెప్పారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో సంక్షేమ పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్‌లు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని స్వయం ఉపాధి పొందుటకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రాయితీ రుణాలు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, జూలపెల్లి సురేందర్ రావు, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, బోట్ల వీరస్వామి, ఎండీ.సర్వర్, సుల్తానా, రావుల రాజు, మోహన్, బోట్ల వెంకన్న, ముక్కెర సుధాకర్, వంగ సాయి, రంజిత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీకి లబ్ధి పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వండి

- టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు

నవతెలంగాణ-వర్ధన్నపేట

రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు కొత్త పంట రుణాలు ఇవ్వాలని ఉమ్మడి జిల్లా డీసీసీబీ, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మున్సిపాలిటీలోని డీసీసీబీ బ్యాంకులో రాయపర్తి, నందనం, ఐనవోలు వర్ధన్నపేట సొసైటీలు ఐనవోలు, వర్ధన్నపేట డీసీసీబీ బ్యాంకుల మేనేజర్‌లు ,నోడల్ అధికారులు, సొసైటీ సిబ్బందితో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని, సాంకేతిక కారణాలతో పంట రుణమాఫీ కాని రైతుల ఖాతాలు మెరుగు పరిచి వారికి మాఫీ లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. .సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న ఋణాలను కూడా లీగల్‌గా కవర్ చేసి రికవరీ చేయాలని, బ్యాంకు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన



చర్యలు ఉంటాయని, డిపాజిట్లు, బంగారు రుణాలపై దృష్టి సారిస్తూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో నోడల్ అధికారిని ఏజీఎం గొట్టం స్రవంతి, బ్రాంచ్ మేనేజర్‌లు సమత, శ్రావణ్, బద్రునాయక్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు,వర్ధన్నపేట, రాయపర్తి పాక్స్ చైర్మన్లు రాజేష్‌ఖన్నా, రామచంద్ర రెడ్డి, సొసైటీ సీఈఓలు వెంకటయ్య, యాదగిరి, సంపత్, సోమయ్య, సిబ్బంది సురేష్, సమ్మయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల దూరవిద్య కో-ఆర్డినేటర్‌గా మంజుల

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం, ఎస్‌డిఎల్‌సిఈ కో-ఆర్డినేటర్‌గా కళాశాలలోని గణిత విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ మంజులను నియమిస్తూ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ నహీదా, డాక్టర్ రమేష్, డాక్టర్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-పరకాల



ప్రజా సేవలో భాగంగా ప్రజల దాహార్తిని తీర్చడానికి పరకాల బస్టాండ్‌లో అరుణ ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్,సీడ్స్ యజమాని వెంకటేశ్వర్లు, సంజయ్ మెడికల్స్ యజమాని నాగబండి సంజయ్, గంగా వాటర్ ప్లాంట్ యజమాని ఇమ్మడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా మంగళవారం కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల బస్‌డిపో ఎస్‌టీ ఐ.కృష్ణకుమారి, బస్టాండ్ ఇన్చార్జి సురేందర్, డిపో కంట్రోలర్ రమేష్, సిఆర్‌సి తిరుపతి, విలేజిబస్సు ఆఫీసర్ సదానందం బస్ డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు పలువురు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాస యువతకు ఎంతో స్వయం ఉపాధి లభిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీమా వినయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకంతో 3 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ములుగురోడ్డు పెద్దమ్మగడ్డ అంబేద్కర్ జంక్షన్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ శ్రీను, అనిల్, పంగ రవి, అడేపుతరుణ్, సురేష్ అజయ్ గౌతమ్ రమేష్, వందేమాతరం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలకు జర్నలిస్టు సంఘాల మద్దతు

నవతెలంగాణ-పరకాల

ఎస్సీ వర్గీకరణకు సవరణ చేసి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారానికి 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు ఎమ్మార్పీఎస్ నాయకులు, టియుడబ్ల్యూజె ఎఫ్(143) నాయకులు రమేష్ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఎండి పాషా, బొచ్చు నవదీప్ మాదిగ, ఏకు కృష్ణమాదిగ, ఒంటేరు పరమేష్‌మాదిగ, బొచ్చు రాకేష్ మాదిగ, బొట్ల జాను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-నయీంనగర్

బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో , స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని ,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

ఈడబ్ల్యూఎస్ నిరుద్యోగ యువతకు వర్తింపజేయాలి

నవతెలంగాణ-సుబేదారి

ఓసీల్లో ఆర్థికంగా వెనుకబడిన ఈడబ్ల్యూఎస్ నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయాలని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సమాఖ్య కార్యాలయంలో నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు చందుపట్ల నర్సింహారెడ్డి, జున్నూతుల రాజిరెడ్డి, గూడూరి స్వామిరెడ్డి, ముసిపట్ల తిరుపతిరెడ్డి, నల్లా కొండాల్ రెడ్డి, ఎక్కేటి సంజీవ రెడ్డి,, తాటిపల్లి రాజన్న ముచ్చా సమ్మిరెడ్డి, ఎర్రబెల్లి సంపత్‌రావు, విష్ణుదాసుల గోపాల్‌రావు, కంకణాల సరోజనా, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని పీచర జెడ్పిహెచ్ఎస్ పదవ తరగతి పూర్తి చేసుకుని పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు వేణు, శ్రీధర్,భాస్కర్,మాధవి, రవిచందర్, దయాకర్, సుధాకర్, ఇస్మాయిల్, సారమ్మ, శోభ, పిడి రాజకుమార్, రఫిక, స్వర్ణలత, సీత, సుకన్య, బాలయ్య తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

నవతెలంగాణ-ఆత్మకూరు



మంగళవారం మండలం పెద్దాపూర్‌లోని ఆరోగ్య ఉప కేంద్రం (పల్లెదవాఖాన) ను కేంద్ర బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ భవన నిర్మాణం, హెర్బల్‌గార్డెన్, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగులకు అందించే వైద్యసేవలు గర్భిణి, ప్రసవ సేవలు, శిశు ఆరోగ్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు తదితర అంశాలను వర్చువల్‌గా పరిశీలించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ కే.నర్సింగరావు, డాక్టర్ పుష్పలీల, సిహెచ్ఓజునేది, కెబిఎస్కేసిబ్బంది ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన వీసం, వీరమల్ల

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్చార్జి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం జిల్లాకు రాగా మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి ఫోటోఆల్బంను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలో దేవన్నపేటలో చొక్కారవు దేవాదుల ఎత్తిపోతలపథకం ఫేజ్-3 ప్యాకేజ్-3 నూతనంగా నిర్మించిన దేవన్నపేట పంప్‌హౌస్ ప్రారంభించుటకు రావడం జరిగిందని తెలిపారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మూలగుండ్ల సందీప్‌రెడ్డి ఆత్మహత్య యత్నం చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మూలగుండ్ల సందీప్ రెడ్డి వ్యాపారం చేసుకుంటు జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ భర్త పోతు రమణారెడ్డికి రూ.15 లక్షల వరకు తనకు సంబంధించిన డబ్బులతో పాటు ఇతరుల దగ్గర అప్పులు ఇప్పించాడు. డబ్బులు ఇవ్వాలని రమణారెడ్డిని అడిగితే గత రెండేళ్లుగా రేపుమాపు అంటూ నానా ఇబ్బందులు పెడుతు సందీప్ రెడ్డిని దూషించాడు.

ఈ మధ్యలో మళ్లీ సందీప్ రెడ్డి రమణారెడ్డిని డబ్బులు అడిగితే నువ్వు ఎవరివి నీకు నేను బాకీ లేనని ఏం చేసుకుంటావో చేసుకోమని దుర్భాషలాడాడని మనస్థాపంతో శాయంపేట కాంగ్రెస్ సైన్యం వాట్సప్ గ్రూపులో వైరల్ చేసి సందీప్‌రెడ్డి పురుగుల మందు సేవించి ఆత్మకూరు మండలం మూలతాళ్ల స్టేజి వద్ద మర్రి చెట్టు కింద పడిఉన్నాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఎస్ఐ పరమేష్‌కు సమాచారం అందించగా ట్రేస్ చేసి సందీప్ రెడ్డిని ఎస్ఎస్ఆర్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నాడు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

- టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి

నవతెలంగాణ-నక్కలగుట్ట



విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం గృహ, వ్యవసాయ, కమర్షియల్, పరిశ్రమలకు కొత్తగా సర్వీసులు పొందిన విద్యుత్ వినియోగదారులతో నేరుగా వారితో ఫోన్‌లో మాట్లాడారు. వారితో ఫోన్‌లో సంభాషిస్తూ కొత్త సర్వీసుల మంజూరులో ఏమైనా జాప్యం జరిగిందా ? కాలపరిమితికి లోబడి మంజూరు చేస్తున్నారా ? విద్యుత్ అధికారులు నియమ నిబంధనలు లోబడి పనిచేస్తున్నారా ? ఎలా పనిచేస్తున్నారు అనే విషయాలను కూలం కశంగా అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులతో నేరుగా వారితో మాట్లాడటం చాల సంతోషంగా ఉందని, దీని వల్ల మరింత సత్సంబంధాలు నెలకొని వారిలో మరింత నమ్మకం ఏర్పడుతుందన్నారు. వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మరింత మెరుగైన సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తామన్నారు. వినియోగాదారులకు నాణ్యమైన సేవలు అందించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి : కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి





ఆపదలో ఉన్న వారికి దాతలు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఖజానాశాఖ కార్యాలయ ప్రాంగణం వద్ద తలాసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రక్తదానంచేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తలాసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. రక్తదాతలకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువికరణ పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డిఆర్డిఓ మేన శ్రీను, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ ఈ సి మెంబర్ ఈవి.శ్రీనివాసరావు, టిజిఓ ఉమ్మడి వరంగల్ కో-ఆర్డినేటర్ జగన్మోహన్ రావు, టిఎన్జిఓ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి ఊతం ...

రాజీవ్ యువ వికాసంపై నిరుద్యోగుల ఆశలు

ఏప్రిల్ 4 వరకు దరఖాస్తుల స్వీకరణ - 30లోపు విచారణ



నవతెలంగాణ-నయీంనగర్

స్వయం ఉపాధికి మళ్లీ బాటలు పడే అవకాశాలపై ఆశలు చిగురిస్తున్నాయి. హనుమకొండ జిల్లాలో ఎందరో సొంత కాళ్లపై నిలపడేందుకు వ్యాపార మార్గాలు అన్వేషిస్తూ రుణాల కోసం బ్యాం కుల చుట్టూతిరుగుతున్నారు. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం గతంలో మాదిరిగానే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఎంతో కొంత ఆర్థిక సాయాన్ని కార్పొరేషన్ల ద్వారా అందించాలని నిర్ణయించడం శుభపరిణామం. రాజీవ్ యువవికాసం పథకాన్ని ప్రారంభించడం.. లబ్దిని అందుకో వాలనుకునే వారికిది తీపికబురే. 2017 తరువాత వీటి కోసం దరఖాస్తు చేసుకునే సందర్భాలు నిరుద్యోగ యువతకు రాలేదు. బీసీబంధు, దళితబంధులను గత ప్రభుత్వం ప్రవేశపెట్టినా..కొంతమందికి మాత్రమే లబ్దినిఅందించింది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తులు...

tgobmmsnew.cgg.in అనే వెబ్ సైట్ ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఏప్రిల్ 4వ తేదీ వరకు ఈ అవకాశం ఉండనుంది. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 30 వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తారు. క్షేత్రస్థాయిలో విచారణను చేపట్టి యూనిట్లు ఎంపిక చేస్తారు. కేటగిరి-1 కింద రూ. 1లక్ష వరకు సాయం అందనుండగా ఇందులో 80శాతం రాయితీ లభిస్తుంది. కేటగిరి-2 ద్వారా రూ.2లక్షల వరకు రుణం పొందొచ్చు. 70శాతం రాయితీ ఇస్తారు. కేటగిరి-3 ప్రకారంగా రూ.3 లక్షల రుణం పొందొచ్చు. ఇక్కడ మాత్రం 60శాతం రాయితీని లబ్దిదారులకు వర్తింపజేస్తారు.

పారదర్శకంగా సాగితేనే....

గతంలో రుణాల పంపిణీలో అస్మదీ యులకే అందలమందించారన్న విమ ర్శలు ఉండేవి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనా రిటీ కార్పొరేషన్ల ద్వారా 2017కు ముందు ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2వేల యూనిట్లు ఎంపిక చేసేవారు. కేటగిరీ-1 కింద రూ. లక్ష వరకు, కేటగిరీ -2 కింద రూ.2లక్షల రుణం, కేటగిరీ-3 ద్వారా రూ.5 లక్షల నుంచి రూ.10లక్షల సాయం అందేది. కానీ అభ్యర్థులవడపోతలోనాయకుల సిఫార్సులకేప్రాధాన్యం లభించేది. నిజమైననిరుద్యోగులకు అన్యాయం జరిగేది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అర్హులకు న్యాయం జరగాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

ఈజీఎస్ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-దామెర

ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారము దామెర మండలంలోని సీతారాంపురం గ్రామంలో చేపట్టిన ఈజీఎస్ పనులను పరిశీలించారు. పౌల్ట్రీషెడ్‌ను నిర్మిస్తున్న ఎండి.రాజ్‌మహమ్మద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. షెడ్డు నిర్మించిన తర్వాత 1000 నాటుకోళ్ల పెంపకానికి గల సామర్థ్యం ఉండే షెడ్ నిర్మిస్తున్నట్లు రాజ్‌మహమ్మద్ తెలిపారు. ఈ క్రమంలో రాజు మహమ్మద్ ఉపాధిహామీ పథకంలో డ్రాగన్ ఫ్రూట్స్ తోట ఆదాయ వ్యయవ్యాపార వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దుర్గంపేటలోని ఉపాధి హామీ పథకంలో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దామెరలోని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అనిరంగాల్లో ముందుండాలని కుట్టుశిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శీను, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో ఎంపీ ఓ రంగాచారి, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు, ఏపీవో శారద, ఏపీఎం ఝాన్సీ, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ : ఆర్డీఓ నారాయణ

నవతెలంగాణ -పరకాల



పరకాల నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7,8ల సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పరకాల ఆర్డీవో కె.నారాయణ సమావేశం నిర్వహించారు. మంగళవారం పరకాలలోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నూతన, ఓటర్ల మార్పుచేర్పులు, ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బీ ఎల్‌ఓల వద్ద నమోదు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీవో కోరారు. గత ఎన్నికల్లో పోటిచేసిన అభ్యర్థుల వ్యయ నివేదికలకు సంబంధించిన వివరాలు తెలిపారు. వాటిలో ఉన్న అభ్యర్థుల ఖాతాల ప్రకారంగా అన్నింటి లెక్కలను తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియజేయడంతో పాటు పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ ఓటర్ నమోదు అధికారి, పరకాల తహసిల్దార్ తోట విజయలక్ష్మి, ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ జి.సూర్యప్రకాష్, ఎన్నికల సీనియర్ సహాయకులు ఎస్.భద్రయ్య , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు ముందుకుసాగాలి



నవతెలంగాణ- కమలాపూర్

ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగడం కోసం లక్ష్యంగా పెట్టుకోవాలని అడిషనల్ డిఆర్‌డిఓ సుధీర్ కుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఏపీఎం నారాయణ అధ్యక్షతన మహిళలకు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం ప్రభుత్వం బ్యాంకు లింకేజీ, వడ్డీలేని రుణాలను తీసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. మండల వ్యాప్తంగా సుమారు 1500 మహిళ సంఘం గ్రూపులు పనిచేస్తున్నాయని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగడం కోసం ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మహిళలు ప్రైవేట్ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుంటే అనేక ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని వాటి ద్వారా వచ్చే ఆదాయం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. మహిళ సంఘలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్, ఆర్టీసీ బస్సులు, ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు.

మండల వ్యాప్తంగా రూ.304.73 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.రాష్ట్రంలో బ్యాంకు ద్వారా రూ. 100కోట్లు వడ్డీ లేని రుణాలను మహిళ సంఘాలు తీసుకున్నందుకు కమలాపూర్ మండలం మొదటి స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు దాస్, ప్రకాష్, అనిల్ కుమార్, సీసీలు, మహేందర్, కుమారస్వామి, మౌనిక, మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

'ఉస్మానియా'లో ఆంక్షలు ఎత్తివేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళనలను నిషేధిస్తూ విడుదల చేసిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ కుట్రలు చేస్తుందన్నారు. కక్షపూరిత రాజకీయ పాలన మానుకోవాలన్నారు. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని నిర్బంధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు జారీచేసిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉందని, విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారనే కనీస అవగాహన లేకుండా సర్క్యులర్ జారీచేయడం అధికారుల అజ్ఞానానికి నిదర్శనమన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేష్

నవతెలంగాణ-పరకాల



పరకాల పట్టణ ప్రజలు సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరకాల మున్సిపల్ కమిష నర్ సిహెచ్.వెంకటేష్ అన్నారు. ఇటీవల కాలంలో కొంత మంది ఆర్థికనేరగాళ్లు మేము మున్సిపల్ అధికారులమని చెప్పి వ్యాపార లైసెన్సులు, ఇతర మున్సిపల్ బకాయిలు ఉన్నాయని చెప్పి ఆ రుసుమును ఫోన్‌పే ద్వారా చెల్లించమని చెప్పి అడుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి అధికారులు ఎవరు ఎలాంటి ఫోన్ పే ద్వారా నగదు లావాదేవీలు కోరడం లేదన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరస్తుల నుంచి ఇలాంటి ఫోన్‌కాల్స్‌వస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. పట్టణ ప్రజలు మున్సిపాలిటీకి సంబంధించిన పనులు సంబంధిత వార్డు ఆఫీసర్‌కు చెల్లించి వెంటనే రసీదు పొందాలని సూచించారు.

సీఎం చిత్రపటానికి కాంగ్రెస్ నేతల పాలాభిషేకం

నవతెలంగాణ-ఐనవోలు



రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాజీవ్ యువ వికాస పథకం కింద లక్ష నుండి రూ. 3లక్షల వరకు, నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి పథకం వర్తిస్తుంది. అర్హులైన నిరుద్యోగులకు మార్చి 18 నుండి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్నేని మధుమతి రవీందర్‌రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి సుధీర్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఎడ్లజగన్, బొమ్మినేని రాకేష్ రెడ్డి, గ్రామ ప్రెసిడెంట్ ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను ప్రతీఒక్కరు పాటించాలి

- అరుణోదయ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్‌బెల్టు ధరించి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని అరుణోదయ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు అన్నారు. నెహ్రూ యువ కేంద్ర యువజన వ్యవహారాల క్రీడాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ దేవీలాల్ ఆదేశాల మేరకు జాతీయ భద్రత పురస్కరించుకొని హనుమకొండ భీమారం శ్రీ అరుణోదయ డిగ్రీ పీజీ కళాశాల కరెస్పాండెంట్ గుంటుక అరుణ చైర్మన్ కిరణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ముఖ్యంగా యువత హెల్మెంట్ సీట్ బెల్ట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఎక్కువ ప్రమాదంలో అధికంగా తలకు గాయాలై వాహనదారులు మృతి చెందుతున్నారు. అందుకే ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలి మీపై ఆధారపడి జీవిస్తున్న మీ కుటుంబాల కోసమైనా ప్రతి వాహనదారుడు హెల్మెట్ సీట్ బెల్టు ధరించి వాహనం నడపాలని తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర పూర్వపు వాలంటరీ, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు మండల రాజేష్ మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలకు ఎక్కువ గురవుతున్నారని, స్కూల్ పిల్లలు రోడ్డు దాటేటప్పుడు సిగ్నల్స్‌ను ట్రాఫిక్‌ను చూసుకుంటూ జాగ్రత్తగా రోడ్డు దాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సుమన్, విజయ్ కుమార్, డాక్టర్ లక్ష్మణ్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పీఎంశ్రీ నిధులతో ఆట వస్తువులు కొనుగోలు

నవతెలంగాణ-ఐనవోలు

పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ ఒంటిమామిడిపల్లికి మంజూరైన పీఎం శ్రీ నిధులతో ప్రైమరీ విద్యార్థులకు ఆట వస్తువులు,ప్లేవే మెథడ్‌కి సంబంధించిన పరికరాలు, హై స్కూల్ విద్యార్థులకు క్రికెట్ కిట్స్, క్యారమ్ బోర్డ్స్, చెస్ బోర్డ్స్, వాలీబాల్, సాఫ్ట్‌బాల్, షటిల్‌కిట్స్, టెన్నిస్‌కిట్స్, తదితరవ స్తువులను మంగళవారం హెచ్ఎం మంద సదానందం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సకీనా బీ,పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోనె రాజు, పాఠశాల అడ్వైజర్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధంతో నిర్వాసితులుగామారిన మూడు కుటుంబాలు

- సుమారు రూ.5 లక్షల ఆస్థి నష్టం
- కోతి చేష్టలతో ఆందోళనలో గ్రామస్తులు

నవతెలంగాణ-పరకాల



పల్లెల్లో కోతుల ఆగడాలకు అడ్డుఉండడం లేదు. వాటి చేష్టలకు ఏ ఉపద్రవం ఎలా ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. తాజాగా మండలంలోని కామారెడ్డిపల్లిలో కోతి చేష్టలకు మూడు కుటుంబాలు గూడును కోల్పోయి నిరాశ్రయులుగా మారాయి. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు కామరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేణికుంట్ల సమ్మయ్య అతని ఇరువురు కుమారులతో కలిసి ఓకేఇంటిలోని వేరువేరు గదుల్లో ఎవరికివారు కాపురం ఉంటున్నారు. ఈనెల 16న ఆదివారం సమ్మయ్య అతని కుటుంబసభ్యులు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళారు. మధ్యాహ్నం సమయంలో కోతులు సమ్మయ్య ఇంటికి సంబంధించిన విద్యుత్ వైర్లను పట్టి వేలాడడంతో ఇంట్లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెల్లరేగాయి. స్థానికులు అప్రమత్తమై మంటలు ఆర్పుతూ అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను అదుపులోకి తేవడం జరిగింది. ఈ ప్రమాదంలో సమ్మయ్య కుటుంబం నిరాశ్రయంగా మారడంతో పాటు సుమారు 1 లక్ష 30 వేల రూపాయల నగదుతో పాటు,ఆహార పదార్థాలు,వంట సామాగ్రి,టీవీ, తదితర గృహో పకరణాలు దగ్ధం కాగా సుమారు రూ.5 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు వెల్లడించారు.

కోతుల చేష్టలతో ఆందోళనలో గ్రామస్తులు

కోతుల చేష్టలతో కొంప దగ్ధమై మూడు కుటుంబాలు నిరాశ్రయం కావడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కోతుల సమస్యకు పరిష్కారం చూపాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన: మాజీ ఎమ్మెల్యే చల్ల

విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైన సమ్మయ్య కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. సంఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన నష్టం పై ధర్మారెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పరకాల తాసిల్దార్ తో ఫోన్లో మాట్లాడి బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు, వస్త్రాలు అందేలా చూడాలని కోరారు. వారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు అందించే ఆదుకోవాలని ధర్మ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పరకాల మండలం అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ శాతవాసి రమాదేవి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరమాశించి. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ధర్మారెడ్డి వెంట టిఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల, మల్లారం,పెద్దతూండ్ల, వళ్లెంకుంట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 66మంది విద్యార్థులకు సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పరీక్ష ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు విరమనేని సంపత్‌రావు, పేరాల వేంకటేశ్వర రావు, కామ సమ్మయ్య, చెన్నూర్ దేవదానం, ఓల్లాల రమేష్, చిలకనూరి వెంకటరాజు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటీడీఏ

మండలంలోని చిన్నబోయినపల్లి పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడే నాగేశ్వరరావు సభ అధ్యక్షతన సమావేశం కొనసాగింది. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడుకోలు పలికారు. దాంతో 10వ తరగతి విద్యార్థులు వారి వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు వారి మధుర స్మృతులను తెలుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్స్‌తో పాటు పరీక్షకు అవసరమయ్యే పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, వాటర్ బాటిల్లను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ రమేష్, సత్యనారాయణ పాపారావు, బుచ్చయ్య, కిరణ్, బానోతు శ్రీనివాస్, నర్సింగరావుతోపాటు డిప్యూటీ వార్డెన్ రాజారాం తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో అంగన్‌వాడీల జీతాలు పెంచాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య
- ములుగు జిల్లాలో వంటావార్పు

నవతెలంగాణ - ములుగు







అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో అంగన్‌వాడీల జీతాలు పెంచాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటల మహాధర్నాలో భాగంగా రెండో రోజు మంగళ వారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వంటా వార్పు చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం గేట్ ముం దు కూర్చుని ధర్నా నిర్వహించారు. ధర్నాకు మద్దతుగా జి నాగయ్య పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీలు గ్రామాల్లో అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీల న్యా యమైన డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండీ దావూద్,అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కూరేందుల సమ్మక్క మాట్లా డారు. శాసనసభలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంగా అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.18 వేలు పెంచాలని అన్నారు. పెండింగ్ టీఏలు, డీఏలు వెంటనే చెల్లించాలని కోరారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాల ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు మంత్రులకు అనేక వినతిపత్రాలు ఇచ్చినా స్పందించట్లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడి ఉద్యోగుల సమస్య లు పరిష్కరించి, ఎన్నికల ముందు ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఐసీడీఎస్ నిర్వీర్యం చేసే పీఎం శ్రీ, నూతన జాతీయ విద్యా విధానంను అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేసే విధానాన్ని విరమించుకోవాలన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించి అంగన్‌వాడీ కేంద్రాలనే నర్సరీ కేంద్రా లుగా మార్చాలని, అంగన్‌వాడీ ఉద్యోగులు అనేక సంవత్స రాల నుండి కోరుతున్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ గత ప్రభు త్వం ఇచ్చిన జీవో ప్రకారం టీచర్‌కు రెండు లక్షలు హెల్పర్ కు లక్ష రూపాయలు చెల్లించేలా జీవో విడుదల చేయాలని కోరారు. రిటర్మెంట్ అయిన అంగన్‌వాడీ ఉద్యోగులకు వెం టనే బెనిఫిట్స్ ఇవ్వాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆ రోగ్యలక్ష్మి, మెనూ చార్జీలు పెంచాలన్నారు. మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా మారుస్తూ జీవో జారీ చేసినప్పటికీ పది నెలల నుండి వీరికి వేతనాలు చెల్లించలేదని, పెండింగ్ వేత నాలు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీల సమస్యలు పరి ష్కరించకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటా లకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారి రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, సద్దాం హుస్సేన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, బాలేశ్వర్, యూనియన్ జిల్లా నాయకులు పద్మారాణి, జమునారాణి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సరిత, వనమాల, పార్వతి, లక్ష్మీనరస మ్మ, సుశాంతల, వెంకటరమణ, రత్నకుమారి, విజయలక్ష్మి, ఈశ్వరి, బిక్షవతి, రుక్మిణి, నిర్మల, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

- డీఎంహెచ్ఓ సీహెచ్ మధుసూదన్



నవతెలంగాణ-భూపాలపల్లి

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని డీఎంహెచ్ఓ మధుసూదన్ పి లుపునిచ్చారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుంచి 30 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సర్వేకు సహకరిం చాలని కోరారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అవగాహన కల్పించి ఆయన మాట్లాడారు. శరీరంపై తెల్లని, ఎర్రని రాగి రంగు మచ్చలు ఉండి స్పర్శ లేకుండా ఉండడం, తదితరవి కుష్టు లక్షణాలని తెలిపారు. ఇంటింటి సర్వేలో ఇలాంటి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కుష్టు బాధితులకు ప్రభు త్వం రూ.12 వేల చొప్పున అందిస్తుందని అన్నారు. రూ.15000 నుంచి 20వేల వరకు విలువైన మందులను ఉచితంగా అందిస్తుందన్నారు. ఇంటింటికి వచ్చే ఆరోగ్య కార్యకర్తలకు సహకరించి వ్యాధి లక్షణాలు ఉంటే సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి ఉమాదేవి, డెమో శ్రీదేవి, పారామెడికల్ ఆఫీసర్ మల్లయ్య, సూపర్వైజర్లు, ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

రోజుకు రూ.300 కూలీ : డీఆర్డీఓ నరేష్



నవతెలంగాణ-మల్హర్‌రావు

కూలీలు కొలతల ప్రకారం పనులు చేస్తే కూలి రూ.300 పడుతుందని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ భూపాలపల్లి డిఆర్డీఓ నరేశ్ తెలిపారు. మంగళవారం ఏపీఓ హరీష్‌తో కలిసి మండలంలోని ఎడ్లపల్లి గ్రా మపంచాయతీ పరిధి వాటర్ హర్వెస్టింగ్ కమ్యూనిటీ పాండ్ పనులను సంద ర్శించారు. కూలీలకు ఓఆర్స్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశం లో కూలీలకు అన్ని గ్రామ పంచాయ తీల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలకు మంచి నీళ్లు, నీడ పంది రి, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్ని కల్ అసిస్టెంట్స్ రమేష్, శైలజ, శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్స్ రాజేందర్, ఉపాది కూలీలు పాల్గొన్నారు.

పంట నమోదు ప్రక్రియ పరిశీలన

జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వీరునాయక్



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని పంట పొలాలను మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరు నాయక్ పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమములో భాగంగా రైతు వేదికలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , రైతులు వరి పంటపై అధిక యూరియా వాడుతున్నారన్నారు. యూరియా వాడకం తగ్గిం చుకోవాలని సూచించారు. యూరియా అధికంగా వాడకం వలన చీడ పీడల ఎక్కువగా ఆశించునని తెలిపారు, ఈ కార్యక్రమంలో రైతులు, సొసైటీ సీఈఓ సురేష్, బిక్షపతి, ఏఈఓలు, మండల వ్యవసాయాధికారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి పరిశోధకులు రాంబాబు



నవతెలంగాణ-గణపురం

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని రాష్ట్ర విద్య పరి శోధన శిక్షణ మండలి పరిశోధకులు రాంబాబు అన్నారు. మంగళవారం మం డల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలను భూపాలపల్లి జిల్లా విద్య పర్యవేక్షణ అధికారి కె లక్ష్మణ్‌తో కలిసి పరిశీలించారు. విద్యార్థులలో అ భ్యసనాల సామర్థ్య పరీక్షలు-ఫలితాలు, పదవ తరగతి విద్యార్థుల ప్రగతి,ప్రీ ఫైనల్ ఫలితాలు, వారి అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేపట్టిన ప్రణాళికల పై సమీక్షించారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక మండల విద్యాధికారి ఓ ఉప్పలయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఈ తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి.. యువకుడు మృతి

నవతెలంగాణ-చిట్యాల

బైక్ అదుపుతప్పి యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని లక్ష్మీపూర్ తండా గ్రామం వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగింది. మంగళ వారం ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతనవేన అజయ్‌కుమార్(24) పనుల నిమిత్తం చిట్యాల మండలం వైపు వచ్చాడు. ఈ క్రమంలో మండలంలోని ఒడితల గ్రామ ప్రధాన రహదారి నుండి భూపాల పల్లి మండలం మొరంచవైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లక్ష్మీపూర్ తండా గ్రామం వద్ద ఆయన బైక్ అదుపుతప్పి కిందపడగా గాయాలపాల య్యాడు. గమనించిన స్థానికులు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల దావఖానకు తరలించగా అప్పటికే అజయ్ మృతి చెందినట్లు వైద్యు లు నిర్ధారించారు. మృతుడి తండ్రి వీరేశం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



లక్ష్మణ్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న

నవతెలంగాణ - ములుగు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయించడం కోసం ప్రజల తరుపున పోరాడుతూనే ఉంటామన్నారు. కాకులమర్రి లక్ష్మణ్ పై ఇసుక క్వారీ ప్రస్థానం తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. 2010లో టీడీపీలో పని చేసి, ఇప్పుడు మంత్రిగా ఉన్నారని మర్చిపో యారా అన్నారు. ములుగు జిల్లాగా చేసింది, జిల్లాకు మెడికల్ కాలేజీ ఇచ్చింది, జిల్లా కేంద్రలో హాస్పిటల్ కట్టించింది, మల్లంపల్లి ని మం డలంగా ప్రకటించింది బీఆర్ఎస్ అన్నారు. పోరాటాలు బీఆర్ఎస్‌కు కి కొత్త కాదనీ, బెదిరింపులతో ప్రజల గొంతు నొక్కలేరన్నారు. గుండారపు రాజు గంగపుత్ర, నేరేలా శ్రీకాంత్, శ్రీనురెడ్డి, విక్రమ్ యాదవ్, నాగార్జున, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్స్‌తో అవగాహన సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ... సుదీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న ఎల్ఆర్ ఎస్ అమలులో వేగం పెంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా ఈ నెలాఖరు వరకు ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25 శాతం రాయితీ అవ కాశం కల్పించిందని అన్నారు. ప్లాట్ కొనుగోలుదా రులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులు బాటు కల్పించినట్లు తెలిపారు. దీంతో పాటు వ్యక్తి గతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్‌లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్ వంటి పలు వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఒక లే అవుట్ లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉంటే, మిగిలిపోయిన 90 శాతం ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్ కు అవకాశం కల్పించా రని, అలాంటి వారికి కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎస్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తి స్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూ ముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 26. 8.2020న ఎల్ఆర్ఎస్‌కు 8312 ఇంటి ప్లాట్లు, 60 లే అవుట్స్‌కు దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 4909మందికి క్రమబద్ధీకరణ సమాచారం అందినట్లు తెలిపారు. మిగిలిన దరకాస్తులు రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతి రాజ్ శాఖల అధి కారులు విచారణ చేయనున్నారని అన్నారు. ఈ స మావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజ యలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్ రాము, మున్సిపల్ కమిషన ర్ శ్రీనివాస్, టీపీఓ సునీల్, లే అవుట్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

11గంటల తర్వాత బయటికెళ్లొద్దు

- డీఎంహెచ్ఓ గోపాలరావు



నవతెలంగాణ - ములుగు

ఎండాకాలంలో ఎక్కువ ఉష్ణోగ్రతలతో ఎండ తీవ్రత ఉంటుందని, ఉదయం 11 గంటల తర్వాత ఎండ ప్రాంతానికి పోకూడదని డీఎంహెచ్ఓ గోపాలరావు తెలిపారు. స్థానిక జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి జగ్గన్నగూడెం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా అద్దాల పంపిణీ కార్యక్రమంను తనిఖీ చేశారు. పాఠశాల గదులను, ఆహార పదార్థాలు వండిన వంటకాల తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నామని, ఒకవేళ వడదెబ్బ తగిలితే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని వివరించారు. అనంతరం ఆర్బిఎ ఎస్కె టీం డాక్టర్. శ్రీలత, డాక్టర్. మల్లికార్జున్ తో కలిసి కంటి అద్దాలను విద్యార్థులకు అందజేశారు. అనంతరం పత్తిపెళ్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్‌ను సందర్శించి సిబ్బంది, హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధి హామీ పని ప్రాంతాల్లో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అం దుబాటులో ఉంచాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా తీసుకునే చర్యలపై, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్ర మంలో ఆర్బిఎస్కే ప్రోగ్రాం డాక్టర్స్ శ్రీలత, డాక్టర్ మల్లికార్జున్, ఆరోగ్య కార్యకర్త ఉపేంద్ర, తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజలింగమూర్తి హత్య కేసులో ప్రధాన నిందితుడు హరిబాబు అరెస్ట్

- ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఢిల్లీలో అరెస్ట్
- సహకరించిన మరో ఇద్దరు అరెస్ట్
- సీఐ నరేష్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గత నెల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన భూపాలపల్లి పట్టణంలో జరిగిన నాగవెల్లి రాజలిం గమూర్తి హత్య కేసులో ప్రధాన నిందితుడైన కొత్త హరిబాబును భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు భూపాలపల్లి సిఐ నరేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం భూపాల పల్లి పోలీస్ స్టేషన్‌లో అరెస్టును చూపించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. రాజలింగమూర్తి హత్య కేసులో నిందితునుగా ఉన్న హరిబాబు పారి పోవడానికి సహకరించిన ములుగు జిల్లాకి చెందిన వట్టే రమణయ్య, రమ అనే ఇద్దరు వ్యక్తులను కూడా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. హరిబాబు అరెస్ట్ నిమిత్తమై మూడు ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేసి ఢిల్లీ, జైపూర్,ఆగ్రా తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి నిందితుడి ఆచూ కీ తెలుసుకొని పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఇ ప్పటికే అరెస్టైన నిందితులను మరల పోలీస్ కస్టడీ తీసుకొని పూర్తిస్థాయిలో విచా రించి తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుందని సీఐ తెలిపారు.

క్రమశిక్షణతో కూడిన చదువు అవసరం : సీఐ



నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలి అనుకుంటే ఇప్పుడు క్రమశిక్షణతో కూడిన చదువు అవసరమని పస్రా పోలిస్‌స్టేషన్ సీఐ రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని చల్వాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కాటం మల్లారెడ్డి ఆధ్వర్యంలో పదవ తర గతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. చాపల ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ ఎగ్జామ్ రైటింగ్ ప్యాడ్స్ మట్టెవాడ సిఐ గోపి అందించగా సీఐ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లా డుతూ విరివిగా మొబైల్స్ వాడొద్దని, భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలన్నారు. సమావేశంలో భూపాలపల్లి ఎస్ఐ దాసరి సుధాకర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యులు చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రమాదేవి శ్రీనివాస్‌రావు రమణమూర్త, సుధాకర్, సారయ్య బాబు, అన్నపూర్ణ, శ్రీదేవి, స్వాతి, స్రవంతి మేడం శరణ్య పీడిఅవంతిక మరియు పాఠశాల ప్రాథమి క పాఠశాల ప్రధానో పాధ్యాయులు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఈనెల 21 నుండి మొదలయ్యే ఎస్ఎస్సీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఇష్టంతో కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేసి విద్యార్థుల ప్రతిభను, వసతులను పరిశీలిం చారు. ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ కీలకం అన్నారు. విద్యార్థులకు పాఠాలను బోధించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో వారి ప్రతిభను చూపాలన్నారు. మెరుగైన ఫలితాల కోసం కృషి చే యాలన్నారు. కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమ లు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అ నంతరం రామన్నగూడెంలోని ఓహెచ్ఆర్ ట్యాంకు ను కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి కొరత లేకుం డా చూడాలని అధికారులను ఆదేశించారు. అనం తరం మండలం లోని ముళ్లకట్ట గ్రామంలో ఇందిర మ్మ ఇండ్ల మంజూరు కోసం, పనుల గ్రౌండింగ్ కొరకు గ్రామసభ నిర్వహించి సూచనలు చేశారు. అలాగే ఐటీఐ కళాశాలలో అగ్నిపథ్ వీఆర్ అగ్నిపథ్ కింద 2025-26కు అగ్నివీర్ నియామకానికి అవి వాహిత పురుష అభ్యర్థులు భారత సైన్యంలో చేరేందుకు విద్యార్థులు ముందుకు రావాలన్నారు. కళాశాల ఆవరణలో కొత్త ట్రేడ్ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నూతన బిల్డింగ్ పనులను పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్ర మంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఐటీఐ ప్రిన్సిపాల్ జగన్‌మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ట్రెయినీ ఆఫీసర్ మోవీన్ కుమార్, సూపరింటెండెంట్ వెంక టేశ్వర్లు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, కార్యదర్శి రమాదేవి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు బీఆర్ఎస్ సన్మానం



నవతెలంగాణ-తాడ్వాయి

మండల నూతన తాసిల్దార్ జె సురేష్‌బాబును స్థానిక తాసిల్దార్ కార్యాల యంలో మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దుండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ తమ విధుల నిర్వహించాలన్నారు. రెవెన్యూ, భౌ గోళిక పరిస్థితులు ప్రజల సమస్యలు తదిత అంశాలపై చర్చించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజెందర్, సాయిరి లక్ష్మీ నరసయ్య, మాజీ ఎంపీటీసీ దానక నర్సింగరావు, సోమ నాగమ్మ, యాలం విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

జీరో మద్యం కేసులో మరో ముగ్గురు అరెస్ట్



నవతెలంగాణ-మల్హర్‌రావు(మహాముత్తారం)

మహాముత్తారం మండలంలో పట్టుబడిన జీరో మద్యం కేసులో మరో ముగ్గురు నిందితులను మం గళవారం అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కిష్ట య్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకా రం.. మహాముత్తారం మండలంలోని కనుకునూరు, సింగంపల్లి, నర్సింగాపూర్, మహాముత్తారం గ్రామా ల్లో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్(జీరో మద్యం) విక్ర యిస్తున్నారనే సమాచారం మేరకు ఈ నెల 11న ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు సం యుక్త దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో కను కునూర్‌లో బొచ్చు అనసూర్య ఇంట్లో తనిఖీలు చేపట్టగా కొంత మేర ఎన్డీపీఎల్, అక్రమ మద్యం ల భించింది. సదరు మహిళను అదుపులోకి తీసుకొని విచారించగా సింగంపల్లిలో శ్రీరామ్ ప్రేమ్ కు మార్, నర్సింగాపూర్లో గాదె సారయ్య జీరో మద్యం సరఫరా చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రేమ్ కుమార్ ఇంట్లో సోదాలు చేపట్టగా కొంత అక్రమ మద్యం లభించింది. అనంతరం విచారణలో ఇందులో సం బంధం ఉన్న నర్సింగాపూర్‌కు చెందిన సంది సుధా కర్, మారగోని బాపు పేర్లు తెలపడంతో అదుపు లోకి తీసుకొని విచారణ చేపట్టారు. మహాముత్తారా నికి చెందిన మహబూబ్ పాషా మధ్యప్రదేశ్ నుంచి ఎన్డీపీఎల్ మద్యం సరఫరా చేస్తున్నట్లు నిందితులు అంగీకరించారు. మహబూబ్పాషా ప్రస్తుతం పరారీలో ఉన్నాడని గాలింపు చర్యలు చేపడుతున్నా మని, ఈ దాడుల్లో 9.375 లీటర్ల ఎన్డీపీఎల్ మద్యం, 2696 లీటర్ల అక్రమ మద్యం, 221 లీటర్ల బీర్లు స్వాధీన ప ర్చుకొని సీజే చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్య తెలిపారు.

కాళేశ్వరంలో 'హనుమాన్ దీక్షలు'



నవతెలంగాణ-కాళేశ్వరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఉన్న వీర హనుమాన్ ఆలయంలో అర్ధ మండల దీక్షలను (21రోజు) ఆలయ అర్చ కులు మాడుగుల బాపుశర్మ, పవన్‌శర్మ వేశారు. ఏప్రిల్12న జరిగే హనుమాన్ చిన్నజయంతిని పురస్కరించుకొని మంగళవారం దీక్షలు ప్రారంభమయ్యాయి సుమారు 800మంది వరకు మాలధారణ వేసుకున్నారు.

నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన నాయకుడు అంబాల పోశాలు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య



నవతెలంగాణ-గోవిందరావుపేట

నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన నాయకుడు అంబాల పోశాలు అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. మంగళవారం మండలం లోని పస్రా గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు అంబాల పోశాలు అంత్యక్రియల కార్యక్రమానికి నాగయ్య హాజర య్యారు. నాగయ్య, పార్టీ సీనియర్ నాయకులు సూడి కృష్ణా రెడ్డి కలిసి పోశాలు పార్థివ దేహం పై కండువా కప్పి నివాళు లు అర్పించారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప కార్యక్ర మంలో నాగయ్య మాట్లాడారు. పోషాలు మరణం ప్రజా ఉద్యమానికి తీరనిలోటు అన్నారు. పోశాలు 1969 నుండి నేటి వరకు పార్టీలో క్రియాశీల కార్యకర్తగా నాయకుడిగా పని చేశారని తెలిపారు. పేద ప్రజలకు భూమి ,ఇంటి స్థలాలు , కూలీరెట్లు పెంచాలని అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. అనేక సందర్భాల్లో నిర్బంధాన్ని ఎదుర్కొని జైలు జీవితం అనుభవించాడన్నారు. తనతో పాటు తన కుటుం బాన్ని కమ్యూనిస్టు అడుగుజాడల్లో నడిపించారని అన్నారు .అలాంటి మహా నాయకుని కోల్పోవడం కమ్యూనిస్టు పార్టీకి కార్మిక వర్గ పేదలకు, బడుగు బలహీన వర్గాలకు తీరని నష్ట మని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ముం దుకు కొనసాగాలని, సోషలిస్టు సమాజం కోసం పాటుప డడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబ శివ, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, కార్యదర్శి వర్గ స భ్యులు వెంకటరెడ్డి, చిట్టిబాబు, దావూద్, జిల్లా కమిటీ సభ్య లు ఆగిరెడ్డి గఫూర్, రాజేష్, రాజేందర్, ప్రవీణ్, మండల కమిటీ సభ్యులు సూర్యనారాయణ, కృష్ణారావు, ఆదిరెడ్డి రామస్వామి, సదానందం, కవిత, రాజేశ్వరి, ఉపేంద్ర చారి, గౌస్, ఐలయ్య, శాఖా కార్యదర్శులు జిట్టబోయిన రమేష్, పల్లపు రాజు, బ్రహ్మచారి, సువర్ణ, శ్రీనివాస్, లెనిన్ నాగేష్ అయిలయ్య, సారయ్య,, నరసయ్య, సంజీవ, మహేందర్, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలు తీర్చేలా కేటాయింపులు ఉండాలి

- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



ప్రజా అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్లో కేటాయింపులు ఉండాలి. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు సరిపడా కేటాయింపులు జరగాలి. రాష్ట్ర బడ్జెట్లో జనగామ జిల్లాకు దేవాదుల ప్రాజెక్టులు పూర్తి సామర్థ్యంతో కాల్వలు నిర్మించడానికి సుమారు రూ. 10వేల కోట్లకు పైగా కేటాయించాలి.అలాగే జిల్లాలో నిరుద్యో గులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయడంతో పాటు వ్యవసాయ వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల ప్రోత్సాహానికి సరిపడా నిధులు కేటాయించాలి. అలాగే విద్యా వైద్య రంగానికి పెద్దపీట వేయాలి. జిల్లాలో కేటాయించిన మెడికల్ కాలేజ్ తో పాటు నర్సింగ్ కళాశాల నిర్మాణానికి అనుమతులు మంజూరైనప్పటికిని సరిపడా నిధులు కేటాయింపుల్లో నిర్లక్ష్యం జరిగింది. వీటిని నిర్మాణానికి సరిపడా నిధులు కేటాయించాలి. జిల్లాలో అతి పురాతనమైన జనగామ మున్సిపాలిటీ తోపాటు నూతనంగా ఏర్పాటు అయినా స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలి. రాష్ట్రంలో అత్యధిక పాలను సేకరించడంలో అగ్రగామిలో ఉన్న జనగామ విజయ డైరీ అభివద్ధికి ప్రత్యేక నిధులు కావాలి. మూడో విడత గొర్రెల పెంపకం దారులకు నిధులు ఇవ్వాలి. గోదావరి జనాలు రాక ప్రాజెక్టులు చెరువుకుంటలో నీరు లేకపోవడం ద్వారా ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక నిధులు కేటాయించాలి.

జిల్లాలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు నిర్మాణాలకు నిధులు కావాలి. అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆగిపోయిన లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించాలి. జిల్లాలో కొత్తగా ఏర్పడిన తరిగొప్పుల, చిల్పూర్ మండలాలలో ప్రభుత్వ మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి. జిల్లాలో లెదర్ ఫ్యాక్టరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు నిధులు కేటాయించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశం కల్పించేందుకు నిధులు కేటాయించి చర్యలు తీసుకోవాలి. ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పెంబర్తిహస్తకళల అభివద్ధికి ప్రోత్సాహకం అందించాలి. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో జిల్లా ప్రజల అవసరాలకు అనుకూలంగా నిధులను కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉంది ఆ దిశగా జిల్లా ఇన్చార్జి మంత్రి తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధులు అధికారులు దష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్ఆర్ఏ చెల్లించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 13శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల అధ్యక్షులు రాజుతో కలిసి జిల్లా కోశాధికారి శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో ప్రాతినిధ్యం చేశారు. ఈకార్యక్రమంలో పి.రాజు, రాము, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల జీవితాల్లో చారిత్రాత్మకం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం దేశానికే మోడల్ గా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వమని జిల్లా నాయకులు కొలిపాక సతీష్ అన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు పోగుల సారంగపాణి, బూర్ల శంకర్ తో కలిసి మాట్లాడుతూ రాహుల్ గాంధీ అజెండాగా అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అన్నారు. రాజ్యాంగ పరమైన చిక్కులు, 9షెడ్యూల్ లో సవరణలు చేసి, అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంబటి కిషన్ రాజు, నాగరబోయిన శ్రీరాములు, కొండ వేణు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి



ఉపాధి హామీ పనులను ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాములు సూచించారు. మంగళవారం మండలంలోని దర్దేపల్లిలో ఎంపీడీవో రాములు, సిరిసన్న గూడెంలో ఏపీవో అంబాల మంజుల వేరువేరుగా సందర్శించి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలతల ప్రకారం పనులు చేసినప్పుడే ఉపాధి కూలీలకు సరైన వేతనం అందుతుందని తెలిపారు. ఉపాధి కూలీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజుకు 300 చెల్లిస్తుందని అన్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉపాధి పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్దేపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, సిరిసన్నగడెం పంచాయతీ కార్యదర్శి అనూష లతోపాటు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎనిమిది వెండి హారతులు బహుకరణ

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తిల గల హరిహరుల దివ్య క్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు వెండితో తయారుచేసిన 8 రకాల హారతులను మంగళవారం ఆలయానికి బహుకరించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. ఆలయ అర్చకుడు దేవగిరి లక్ష్మన్న ఆలయానికి వెండి హారతులు సమర్పించాలని భక్తునికి సూచించడంతో స్వామివారి పూజా కార్యక్రమాల్లో హారతులు ఇచ్చేందుకు ఎన్ఆర్ఐ, నల్లగొండకు చెందిన భక్తుడు సోమకార్తీక్, తేజశ్రీ దంపతులు రూ. 2,26,900 విలువైన 2 కేజీల 292 గ్రాముల మిశ్రమ వెండి తో తయారు చేసిన 8 హారతులను ఆలయానికి సమర్పించినట్లు ఈవో తెలిపారు. వెండి హారతులు బహుకరించిన భక్తున్ని ఈవోతో పాటు అర్చకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల అధ్యక్షునిగా యాకేష్ యాదవ్

నవతెలంగాణ-కొడకండ్ల



యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా రంగాపురంకు చెందిన దూదిమెట్ల యాకేష్‌యాదవ్‌ను నియమిస్తూ జనగామ జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యాకేష్‌యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడుగా నియమించినందుకు నమ్మకాన్ని మమ్ము చేయకుండా యాదవ హక్కుల కోసం పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావటి భాస్కర్, జిల్లా కార్యదర్శి బైక్ ఆన హైలెస్ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి చేస్తే కేసీఆర్ టికెట్ ఎందుకివ్వలేదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజకవర్గ అభివృద్ధి చేస్తే కేసీఆర్ టిక్కెట్టు ఎందుకివ్వలే డాక్టర్ రాజయ్య అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్యపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కమీషన్లు, పదవులు అమ్ముకున్న చరిత్ర రాజయ్యదని ఆరోపించారు. కమీషన్లకు కక్కుర్తి పడే నాయకులు కడియం కాదన్నారు. మతిభ్రమించి రాజయ్య మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో దేవాదులకు రూపకల్పన చేసిందే కడియం శ్రీహరి అని స్పష్టంచేశారు. అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ బిల్లుపై అసెంబ్లీలో ప్రసంగించిన ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ఎస్సీ వర్గీకరణను కేంద్ర సర్వీస్‌లలో అమలు చేయాలని ఆ దిశగా అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవా రం అసెంబ్లీ వేదికగా డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలో భాగంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో వర్గీకరణఅంశంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అసెంబ్లీలో ప్రసంగించారు. ఎస్సీ వర్గీకరణపై ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును వెంటనే దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర సర్వీస్ లలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని, ఆ దిశగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల జీవితాలలో కొత్త వెలుగులు నింపే ప్రయత్నం చేస్తుందని అన్నారు.

అలాగే జనాభా ప్రాతిపదికన షెడ్యూల్ కూలాల రిజర్వేషన్ 18శాతనికి పెంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దళిత సామాజిక వర్గం మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలబడుతుందని వెల్లడించారు.

పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- పరీక్షలు జరిగే ప్రదేశాలలో 144 సెక్షన్ అమలు
- 41 పరీక్ష కేంద్రాలు... 6238 విద్యార్థులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లాలో పదవతరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (పింకేశ్ కుమార్), డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌లతో కలిసి మంగళవారం కలెక్టర్ పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు 41 సెంటర్లలో బాలురు 2996, బాలికలు 3242లతో కలిపి మొత్తం 6238 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. అలాగే ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున 41 సిట్టింగ్ స్క్వాడ్‌లు, 41 చీఫ్ సూపరింటెండెంట్ లు, 41డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఒక ఆశా ఉంటారని, ఫ్లయింగ్ స్క్వాడ్ లు రెండు బందాలుగా, ఒక్కో బందంలో ముగ్గురు చొప్పున, ఆ ఆరుగురిలో ఇద్దరు రెవెన్యూ నుంచి, ఇద్దరు విద్యా శాఖ నుంచి, ఇద్దరు పోలీసులు ఉంటారన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన ఆయా రూట్లలో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు, ఔషధాలు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు సరిపడా అందుబాటులో ఉండాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్లతనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం విద్యార్థులు తమ సందేహాల నివత్తికి 6304062768 కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

అసెంబ్లీలో పాలకుర్తి సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి

పెద్దవంగరలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలను పూర్తి చేయాలి

పాలకుర్తి బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలి

సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టాలి

అసెంబ్లీలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను, పెండింగ్ పనులను పరిష్కరించేందుకు సీఎం, డిప్యూటీ సీఎం, ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మంత్రులు ప్రత్యేక దృష్టిపెట్టి నిధులు కేటాయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అసెంబ్లీలో కోరారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంగళవారం జీరోఅవర్ లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 20 శాతం పనులు పూర్తి కాలేకపోయాయని వివరించారు. దేవాదుల ఫేస్ 3 ప్యాకేజీ 6 లో నష్కల్ కెనాల్స్ తో పాటు పాలకుర్తి, చెన్నూరు పెండింగ్ లో ఉన్న రిజర్వాయర్ పనులు, కాలువల తవ్వకాల పనులను పూర్తిచేస్తే పాలకుర్తి నియోజకవర్గం లో సాగునీరు అందుతుందని పాలకుర్తి నియోజకవర్గం రైతుల చిరకాల కోరిక నెరవేరుతుందని తెలిపారు. ప్యాకేజీ 6 లో పెండింగ్ లో ఉన్న రిజర్వాయర్ పనులతో పాటు కాలువల నిర్మాణ పనులు పూర్తిచేస్తే 77,890 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో 45 వేల ఎకరాలకు, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి 9300 ఎకరాలకు, వర్ధన్నపేట నియోజకవర్గానికి 10,180 ఎకరాలకు, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గానికి 10180 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. దేవాదుల ఫేస్ 3 ప్యాకేజీ 6 లో గల పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు 1000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

పాలకుర్తి నియోజకవర్గం లోని రైతులకు సాగునీరు అందించి ఆదుకునేందుకు ప్రత్యేక చొరవ చూపి నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఖర్చుతో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి కావడంతో ఎక్కువ విస్తీర్ణానికి సాగునీరు అందుతుందని తెలిపారు. పాలకుర్తి, చెన్నూరు పెండింగ్ రిజర్వాయర్ల పనులను పూర్తి చేసేందుకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ప్రత్యేక దష్టి పెట్టారని తెలిపారు. పెండింగులో ఉన్న పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత పాలకులు పాలకుర్తి బస్ స్టేషన్ ను పట్టించుకోకపోవడంతో సుమారు 20 సంవత్సరాలు నిరుపయోగంగా ఉందని అన్నారు.

పాలకుర్తి చౌరస్తాలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడంతో బస్టాండును పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. బస్టాండ్ ను పూర్తిస్థాయిలో అభివద్ధి చేసేందుకు రవాణా శాఖ మంత్రి నిధులు కేటాయించేందుకు దష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. బస్టాండ్ వాడుకలోకి తీసుకురావడంతో ఆర్టీసీ బస్సులు బస్టాండుకు వస్తున్నాయని తెలిపారు. ఇటీవలే చౌరస్తాలో లారీ, బస్సు ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పిందని, ఎలాంటి ప్రాణహాని జరగలేదని వివరించారు. పాలకుర్తి నియోజకవర్గం లో 2016లో నూతనంగా పెదవంగర మండలాన్ని ఏర్పాటు చేశారు తప్ప ప్రభుత్వం కార్యాలయాలను నిర్మించడంలో నిర్లక్ష్యం చేశారని తెలిపారు.

దాతల సహకారంతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలం కేటాయించారని, తహసిల్దార్ కార్యాలయం 50శాతం పూర్తయిందని, తహసిల్దార్ కార్యాలయం తో పాటు ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ కార్యాలయాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఇంటినెంబర్లు వేయాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ కార్యాలయం ఎదుట లబ్ధిదారుల ధర్నా

నవతెలంగాణ-జనగామ



మూడో విడత ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని మంగళవారం జనగామ మున్సిపాలిటీ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) కార్యదర్శి మోకు కనకారెడ్డి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ హాజరై మాట్లాడుతూ 2012-2013 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ పట్టణంలోని ఇండ్లు లేని వారందరికీ శామీర్‌పేట గ్రామ శివారులో 1144 మందికి పట్టాలు ఇచ్చారని తెలిపారు. కానీ వాటికి స్థలాలు చూపించలేదన్నారు. సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నిర్వహించి అధికారుల ద్వారా స్థలాలను లేఅవుట్ చేయించి అర్హులైన పేద లబ్ధిదారులకు ఇప్పించినట్లు తెలిపారు. ఈ స్థలంలో లబ్ధిదారులు తమ స్తోమతకు తగ్గట్టుగా ఒకటి, రెండు గదుల ఇండ్లను నిర్మించుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. సొంత డబ్బులతో నిర్మించుకున్న వారి ఇండ్లకు ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్లను కేటాయించలేదన్నారు. ఇంటి నెంబర్లు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేకమార్లు ఆందోళనలు చేసి వినతిపత్రాలు సమర్పించామన్నారు. నెంబర్లు కేటాయిస్తామని మున్సిపల్ కమిషనర్‌తో పాటు అధికారులు చెబుతూ దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, బిట్ల గణేష్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, నాయకులు ఎండి.గౌసియా, సౌందర్య, ధరావత్ మహేందర్, మీత్య నాయక్, సురేష్, సుధాకర్, వెంకటేష్, ఉపేందర్, బాలస్వామి, రజిత, జయ, సంతోష, గంగాకౌర్, మల్లమ్మ, పద్మ, రేణుక, రహిమ, విజయలక్ష్మి, అమల, శైలజ, కమల, బాబురావు, రాములు,అభేద, పరమేశ్వరి, ఇందిరా,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేథాతో మెరుగైన విద్యనందించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ





ప్రభుత్వ పాఠశాలలో ఏఐ విద్యను విద్యార్థులకు బోధించారు. మంగళవారం, జనగామ మండలంలోని మరిగడి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎంపీపీఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. ఈ నెల 15వ తేదీన ప్రారంభించిన కత్రిమ మేథ ద్వారా విద్యా బోధనను, ఎఫ్ఎల్ఎన్ ఏఎక్స్ఎల్ (ఏఐ)ల్యాబ్ ను పరిశీలించి, వెనుకంజలో ఉన్న విద్యార్థులు కత్రిమ మేథ ద్వారా నేర్చుకుంటున్న తీరును పర్యవేక్షించి, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై పట్టు సాధించేలా కృత్రిమ మేథ ద్వారా మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇప్పటివరకు ఎంత మంది విద్యార్థులకు తరగతులు నిర్వహించారని అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ గదిలో ప్రతి కంప్యూటర్ వద్ద విద్యార్థుల ఉపయోగార్థం (శబ్దగ్రాహక పరికరం) ఇయర్ ఫోన్స్ ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. విద్యలో వెనుకంజలో ఉన్న 3వ తరగతి నుంచి 5వ తరగతిలో గల విద్యార్థులందరికీ మెరుగైన సాంకేతిక బోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ గౌసియా బేగం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-బచ్చన్నపేట



లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట వారి ఆధ్వర్యంలో ఆర్‌వీఎం హాస్పిటల్ డాక్టర్ల బృందం కొడువటూర్ గ్రామంలో ఆర్థో పేషంట్లను, షుగర్ బీపీ వంటి వ్యాధుల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి పూర్వ రీజియన్ చైర్మన్ ఈ దులకంటి ప్రతాప్ రెడ్డి పూర్వ జోనల్ చైర్మన్ జిల్లా రాజయ్య ప్రజలకు సపర్యలు చేసి డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ బిల్లులు, డీఏలువెంటనే చెల్లించాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-ధర్మసాగర్



దీర్ఘ కాలికంగా పెండింగ్ బిల్లులో ఉన్న ఉపాధ్యాయ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలక్‌పల్లిలో సాంఘిక శాస్త్రం బోధించే స్కూల్ అసిస్టెంట్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ పదవివిరమణ సన్మానసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హెచ్ఎం నాగేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పెండింగ్ డిఎ వెంటనే విడుదల చేయాలని,ఉపాధ్యాయుల జిపిఎఫ్ సరెండర్,టీఎస్ జిఎల్ఐ బిల్లులు క్లియర్ చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. రిటర్మెంట్ అయినా ఉపాధ్యాయుల రిటైర్మెంట్ ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వం డిఎలు అడగవద్దు, పి ఆర్ సి అడుగవద్దు అనడం సమంజసం కాదనీ అసహనాన్ని వ్యక్తం చేశారు.మరో ముఖ్య అతిథి టీఎస్ యుటిఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం మూడేళ్లుగా పిఆర్సిని ఆలస్యం చేయడంతో ఉపాధ్యాయుల ఆర్థికంగా ఎంతో నష్టపోయారని ఆరోపించారు. అనంతరం ఈ సందర్భంగా రిటైర్ అవుతున్న సోమశేఖర్ దంపతులను ఘనంగా సన్మానించారు. 42ఏళ్లుగా ఉపాధ్యాయ బోధన వృత్తి పూర్తి చేసి రిటైర్డ్ అవుతున్న సోమశేఖర్ విద్యారంగం అభివద్ధికి, టీఎస్ యుటిఎఫ్ బలోపేతానికి ఎంతో కృషి చేశారని వక్తలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగయ్య, రెసిడెన్షియల్ టీచర్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రవిచందర్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి.కిరణ్‌కుమార్,మాజీ రాష్ట్రకార్యదర్శి నరసింహారావు,టీఎస్ యుటిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు సిహెచ్.రవీందర్‌రాజు, పెండెం రాజు, తాటికాయలకుమార్, సుజన్‌ప్రసాదరావు, మురళీకృష్ణ, యాకూబ్, చంద్రశేఖర రావు, సమ్మయ్య ,వాసుదేవ రెడ్డి, జ్యోతి,అన్నదేవి, బద్దం వెంకట్ రెడ్డి, సదాశివరెడ్డి, మేకిరి దామోదర్, రాజారాం, సిహెచ్ లింగారావు, గిరిధరాచార్యులు, సిఎస్ఆర్.మల్లిక్, మోసేస్, శశిధర్ రెడ్డి, భాస్కర్, రావూఫ్, వెంకటేశ్వరరావు, రేణుక, యస్.శ్రీనివాస్, పాక శ్రీనివాస్, కుమారస్వామి, మెరుగు ప్రసన్నానంద్, కృష్ణ, తాడూరి సుధాకర్ వివిధ మండలాల బాధ్యులు పాఠశాల ఉపాధ్యాయులు ప్రేమ్‌రెడ్డి, రాజ్ మహమ్మద్, రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

సీపీఐ(ఎం) నాయకులు ఎండి షబానా, గుండెబోయిన రాజు



నవతెలంగాణ-జఫర్‌గడ్

గ్రామాల్లో పేరుకుపో యిన సమస్యలను, మౌలిక స దుపాయాలను తక్షణమే పరి ష్కరించాలని సీపీఐ(ఎం) జి ల్లా కమిటీ సభ్యురాలు ఎండి. షబానా, మండల కార్యదర్శి గుండెబోయిన రాజులు అన్నారు. మండలంలోని తమ్మడపల్లి (జి), తీగారం, సాగరం గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామాల్లో సర్వేలు నిర్వహిం చా రు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేల్లో వెల్లడైనా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్య, రేషన్‌కార్డులు, ఇండ్లు, ఇంటి స్థలాలు, పింఛన్లు, వీధి వీధిలైట్లు మొదలైన సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంద న్నారు. తమ్మడపల్లి (జి) గ్రామంలో మిషన్ భగీరథనీరు తక్కువ రావడం వల్ల గ్రామంలో తాగునీటి సమస్య జఠిలంగా తయారైందన్నారు. తక్షణమే సమస్య లను పరిష్కరించనిపక్షంలో ప్రజలను కూడగట్టి సమస్యల పరిష్కారానికి సీపీ ఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) తమ్మడపల్లి (జి) గ్రామ కార్యదర్శి వడ్ల కొండ సుధాకర్, మండల నాయకులు నక్క యాకయ్య ముక్కెర రాజు, నర్సిం గోజు రాజు, పిన్నింటి సమ్మయ్య, రాపర్తి రజిత, పిన్నింటి శ్రీరాములు, ముడిక కొమురయ్య, వడ్లకొండ రాజు, అన్నెపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువవికాసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'రాజీవ్ యువ వికాసం పథకం' ప్రకటించింది. ఈ పథకం క్రింద ఎస్సీనిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించింది. కావున అర్హత, ఆసక్తి కల వారు ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ టీజీఓబీఎంఎంఎస్ఎన్ఈ.సీజీజీ.జీఓవీ.ఇన్ ద్వారా దరఖాస్తులు ఏప్రిల్ 4 వరకు నమోదు చేసుకోవచ్చునని మరిన్ని వివరాల కొరకు ఎస్సీకార్పొరేషన్, జనగామ రూమ్ నెం.ఎఫ్ 25, కలెక్టరేట్ కార్యాలయంలో సంప్రదించగలరు.

రాజీవ్ యువవికాసం ద్వారా యువతకు ఉపాధి

సీఎం, భట్టి చిత్ర పటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నందున మంగళవారం స్థానిక చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలకు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిత్రపటాలకు ఈ సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమానికి పార్టీ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి అధ్యక్షత వహించగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గంగం నర్సింహ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర పాల్గొని మాట్లాడారు. ఈ పథకానికి సంబంధించి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు.

ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మి నారాయణ, మాజీ కౌన్సిలర్ లు గాదెపాక రామచంద్రం, బొట్ల శ్రీను, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు జమాల్ షరీఫ్, మిద్దెపాక సిద్దులు, బడికే కిష్ట స్వామి, బొట్ల నర్సింగరావు, నామాల శ్రీను, భన్సీ, రంగు రవి, నోముల రాజు, ఎండీ సలీం, ఇస్మాయిల్, మున్ని భేగం, పట్టణ అధ్యక్షురాలు శ్రీలత, అలీమొద్దీన్, పాముకుంట్ల మధు, సక్కుబాయి, శ్రీలత, ఉమామహేశ్వరి, భాగ్య, అన్నపూర్ణ, దేవేంద్ర, రజియా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

వెంకటయ్యకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని వేజెళ్ళ సైదులు రావు భవనంలో నిడికొండ చంటి అధ్యక్షతన వై.వెంకటయ్య తృతీయ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు వల్లాల వెంకన్న, ఎన్.మోహన్, పెంటయ్య, పురుషోత్తం, సురేష్, అప్పారావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నూతన సంవత్సర డైరీని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు వినతుల ద్వారా విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులకు, యువతకు డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పైన అవగాహన సదస్సులు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ నాయకులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ లాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు, జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు సింహాద్రి, పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్ పట్టణ నాయకులు సురేష్, వంశీ , మహేష్, చందు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటయ్య సేవలు చిరస్మరణీయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్
- సీపీఐ(ఎం) నేత వై.వెంకటయ్యకు నివాళి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లోని పెరుమాండ్ల జగన్నాధం భవనంలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన తృతీయ వర్ధంతి కార్యక్రమన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ గారు కామ్రేడ్ వై.వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులఅర్పించారు. ఈసందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ వై. వెంకటయ్య సీపీఐ(ఎం) పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యార్థి దసనుండి అనేక పోరాటాలలో చురుకైనా పాత్ర పోషించారని, బడుగు బలహీనవర్గాల, నిరుపేదలకు ఇండ్ల స్థలాల పోరాటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక ఉద్యమాలలో కీలక భూమిక పోషించి పార్టీ నిర్మాణం కోసం అనేక త్యాగాలు చేసిన గొప్ప నాయకుడన్నారు. పార్టీ నిర్మాణంలో పాల్గొని కార్యదర్శివర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వై.వెంకటయ్య మూడవ వర్ధంతి సందర్భంగా వారి ఆశయాలను ముందుకు కొనసాగిస్తామన్నారు. వారికి జోహార్లు అర్పిస్తూ వారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య ఆకుల రాజు కుంట ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ ఏరియా కమిటీ కార్యదర్శి రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న, యమునాని వెంకన్న హేమానాయక్, బానోతు వెంకన్న, ఎర్ర శ్రీనివాస్, ఎండీ.రజాక్ భూక్యా శాఖ కార్యదర్శి రాజేష్, బానోతు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటయ్య ఆశయ సాధనకు కృషి చేస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



కామ్రేడ్ వెంకటయ్య ఆశయ సాధనకు ఎల్లవేళలా కృషి చేస్తామని సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. మంగళవారం తొర్రూర్ మండలం గోపాలగిరి గ్రామంలో అమరజీవి కామ్రేడ్ యనమల వెంకటయ్య మూడవ వర్ధంతి సభ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ.యాకుబ్ అధ్యక్షతన జరిగింది. సభకు ముందు సీనియర్ నాయకులు సోమిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలలో చురుకైనా పాత్ర పోషించారని, బడుగు, బలహీనవర్గాల పేదలకు ఇండ్ల స్థలాల పోరాటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక ఉద్యమాలలో కీలక భూమిక పోసించి, పార్టీ నిర్మాణం కోసం అనేక త్యాగలు చేసిన గొప్ప నాయకుడన్నారు. పార్టీ నిర్మాణంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ వై.వెంకటయ్య మూడవ వర్ధంతి సందర్భంగా వారి ఆశయాలను ముందుకు కొనసాగిస్తామమన్నారు. సీపీఐ పార్టీ రాష్ట కమిటీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, వైవీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ వామపక్ష ఉద్యమాలలో వైవీ పాత్ర మరువలేనిదని వారు కొనియాడారు. తొర్రూర్ మాజీ జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, వెంకటయ్య లేని లోటు తొర్రూర్ రాజకీయాల్లో పూడ్చలేని దని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు రెడ్డి సోమిరెడ్డి, సాయి మల్లు, దర్గయ్య, మార్క సాంబయ్య, యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, ఊమ్మగాని యాకయ్య, జితేందర్, దొమ్మటి సోమయ్య, కొత్త వెంకట్‌రెడ్డి, మధుబాబు, గజ్జి రామ్మూర్తి, నజీర్, బొల్లం మమత సరోజన, వెంకటయ్య, మిత్రులు శ్యామకూరి ఐలయ్య, పస్లాది వెంకన్న, రాయిశెట్టి వెంకన్న, కుటుంబ సభ్యులు యనమాల ప్రమీల, క్రాంతి కుమార్, కిరణ్ కుమార్, కళ్యాణి, రాంబాబు యనమల శ్రీనివాస్, రవి, అనిల్ మనోహర్ తదితరులు పాల్గున్నారు...

నేడు కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం

- రాష్ట ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు మానుకోటకు రాక
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్



కుల వివక్ష అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధం చేయడానికి మార్చి 19న జరుగు కేవీపీఎస్ జిల్లా స్థాయి విస్తృతస్థాయి సమావేశానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు నేడు (బుధవారం) మానుకోటకు రానున్నట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి తెలిపారు. మంగళవారం మహబూబాద్ పట్టణ కార్యకర్తల సమావేశం గుమ్ముడూరులో జరిగింది. ఈసమావేశానికి కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీపురు యాకయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేటికీ కుల వివక్ష అంటరానితనం కొనసాగడం మన దేశం దీనస్థితికి నిదర్శనమన్నారు. కులవివక్షను నిర్మూలించే బాధ్యత పాలకవర్గాలదే అయినప్పటికీ కులాలను సైతం తమ ఓటు బ్యాంకుగా వాడుకొని ప్రజలు అనుభవిస్తున్న వివక్షను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కుల వివక్షను రూపుమాపడానికి పూలే అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలనే ఉద్దేశంతో కేవీపీఎస్ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధమవుతుందన్నారు. ఈపోరాటాలలో ప్రజలు పౌర సమాజం పాల్గొని కుల వివక్ష లేని అంతిమంగా కులంలేని సమాజం వైపు ప్రయాణించాలని రామ్మూర్తి అన్నారు. ఈసమావేశంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు ఎన్నమల్ల కిరణ్ చీపిరి యాకయ్య, బేతమల్ల విజయలక్ష్మి, మచ్చ వెంకన్న, మట్టి నరేష్, నూనె శ్రీనివాస్, దైద సురేంద్రనాథ్, సూర్నపు రాజు, నీరుడు జంపయ్య, మాదాసు శ్రీను, రాయికటి సమ్మయ్య, మట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'బయ్యారం ఉక్కు పరిశ్రమ' కోసం ఎదురుచూపులు..!





- ప్రయివేటు రంగాలకు అప్పజెప్పే ప్రయత్నాలు
- ఈ బడ్జెట్‌లోనైనా తెరపైకొచ్చేనా.. ?

నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో సెయిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ నిర్మాణంపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లు అధికారంలో ఉన్నా పూటకో మాట చెబుతూ కాలం వెల్లబుచ్చింది. ఎన్నికల హామీలను అమలుపర్చడంలోనూ విఫలమైంది. బయ్యారంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ నిర్మాణ పనులు చేపట్టకుండా ప్రైవేటు కార్పోరేట్ సంస్థలకు అప్పచేప్పే ప్రయాత్నాలు చేసింది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బయ్యారంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ ఏర్పాటు గురించి ఇంత వరకు ఎలాంటి ఊసెత్తకపోవడంతో ప్రజల్లో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ బయ్యారంలో ఏర్పాటు అయ్యేనా అనే సందేహాలు ఏర్పడుతున్నాయి. నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లోనైనా బయ్యారం ఉక్కు తెరపైకొచ్చేనా అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి ఆధ్వర్యంలో వాటర్ గ్రిడ్ బోర్ పనులు జరిపారు. దీంతో స్టీల్ పరిశ్రమ నిర్మాణంపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా పార్లమెంట్ ఆమోదించిన పునర్విభజన బిల్లులో 6 నెలల్లో ప్రభుత్వరంగ ఉక్కు సంస్థ అయిన సెయిల్ ఆధ్వర్యంలో బయ్యారం స్టీల్ ప్లాంట్ ప్రక్రియ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. పదేండ్లు గడిచిపోయినా ఇంతవరకు బయ్యారంలో స్టీల్ పరిశ్రమ ప్రక్రియ ప్రారంభం కాలేదు. పార్లమెంట్ ఆమోదంపొంది, రాష్ట్రపతి సంతకం కూడా అయి చట్టంలో పొందుపరచబడిన స్టీల్ ప్లాంట్ విషయంలో గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. గతంలో మాజీ సీఎం కేసీఆర్ బయ్యారంలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ పరిశ్రమ పెట్టాలని ప్రధానికి లేఖ రాయటం, అసెంబ్లీలో తీర్మానం చేయడం చేశారు. కేంద్ర ఉక్కు శాఖామంత్రిని కలిసినప్పుడు లాభనష్టాలతో సంబంధం లేకుండా స్టీల్ పరిశ్రమను పెట్టాలని కోరారు. ఈ మేరకు జియాలజికల్ సర్వే ఇండియా మైనింగ్ శాఖ వారు సంయుక్త సర్వేకు ఆదేశించారు. ఈజాయింట్ సర్వేను 5ఏండ్ల లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. అదే సందర్భంలో బయ్యారం స్టీల్ పరిశ్రమ నిర్మాణానికి సెయిల్ ముందుకు రాకపోతే జిందాల్ కంపెనీకి అవకాశం ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పలు అనుమానాలకు దారి తీసింది. సింగరేణి ఆధ్వర్యంలో ఖనిజ సంపద లోతు తెలుసుకోవడానికి వాటర్ గ్రిడ్ బోర్ పనులు జరిపారు. దీంతో అసలు స్టీల్ పరిశ్రమ నిర్మాణం జరుగుతుందా..?, ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పుతారా..? సింగరేణి ఆధ్వర్యంలో తవ్వకాలు చేపడుతారా..? ఇలా అనేక అనుమానాలు వచ్చి ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గతంలో మొదట రూ.500 కోట్ల వ్యయంతో 400 ఎకరాలలో రక్షణ స్టీల్స్‌ను పరిశ్రమను ఏర్పాటు చేయాలని రంగం సిద్ధం చేశారు. అదే సమయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతి చెందడంతో ఐరన్ పరిశ్రమ భూ కేటాయింపు జాప్యం కలగడంతో పరిశ్రమను రద్దు చేశారు. గతంలో బయ్యారంలో కేవలం బిల్లెట్ ప్లాంటు (శుద్ధి కర్మాగారం) నిర్మించి విశాఖకు మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాంతంలో 2500 హెక్టార్లు, గూడూరు ప్రాంతంలో 2500 హెక్టార్‌లు, కరీంనగర్‌లోని భీమదేవరపల్లిలో 342 హెక్టార్లలోని ఐరన్‌ను తరలించనున్నట్లు అప్పట్లో జీవోను జారీ చేశారు. ఈజీవోను అన్ని రంగాల వారు వ్యతిరేకిస్తూ బయ్యారంలోనే స్టీల్ ఫ్యాక్టరీని నిర్మించాలని ఉద్యమాలు చేయడం మొదలు పెట్టారు. దీంతో మరల బిల్లెట్ ప్లాంట్ నిర్మాణ జీవోను అప్పటి ప్రభుత్వం రద్దు చేసింది. విభజన చట్టంలో తెలంగాణాకు ఇచ్చిన ఉక్కు పరిశ్రమకు ఫీజుబులిటీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం సరైంది కాదని మండల ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక పరిశీలనలు, పరిశోధనల తర్వాత వచ్చిన నివేదికలను ఉక్కు పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపిన విషయం విధితమే. ఉక్కు పరిశ్రమ నిర్మాణం పై కేంద్రంలోని బీజేపీకి చిత్తశుద్ధి లేదనే ఆరోపణలు వెల్లువేత్తాయి. కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను టోకుగా ప్రైవేటు గుత్తేదారులకు అమ్మకానికి చూస్తుందని మండల ప్రజలు తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమకు అవకాశం లేదంటూ చేతులు దూలుపుకుంటుంటే, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమ కేంద్రం నిర్మించకుంటే సొంతంగా తామే పరిశ్రమ స్థాపిస్తామంటూ బీఆర్ఎస్ హామీ ఇవ్వడం జరిగింది. ఆతర్వాత స్టీల్ ప్లాంట్ విషయంలో సర్వేలతోనే కాలం వెల్లబుచ్చుకుంటూ వచ్చింది. ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు బయ్యారంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమను నెలకొల్పాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

స్థానికంగా ఉక్కు పరిశ్రమ నిర్మించాలి



కమ్యూనిష్టు పార్టీల ఉద్యమాల ఫలితంగా అక్రమ మైనింగ్‌కు తెరపడింది. బయ్యారంలోనే స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలి. ఈ స్టీల్ పరిశ్రమను స్థానికంగా ఏర్పాటు చేసేంత వరకు ప్రజలతో కలిసి సీపీఐ(ఎం)పార్టీ ఉద్యమిస్తాం.

నంబూరి మధు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

నాణ్యత గల ఖనిజ సంపద ఉంది



బయ్యారం అడవుల్లో నాణ్యతమైన ఖనిజ సంపద ఉంది. ఇక్కడి ఖనిజ సంపదను ప్రైవేట్ పరం చేసే ఉద్దేశంను కేంద్ర ప్రభుత్వం మానుకుని వెంటనే బయ్యారంలోనే స్టీల్ పరిశ్రమను నిర్మించాలి.

- తేజావత్ రవీందర్‌నాయక్, సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి

ఇక్కడి ఖనిజ సంపదను తరలనివ్వం



అపారమైన ఖనిజ సంపద కలిగిన బయ్యారంలోనే స్టీల్ పరిశ్రమ నిర్మించాలే తప్ప ఇక్కడి ఐరన్‌ను ప్రైవేట్ సంస్థలకు తరలించే ప్రసక్తే లేదు. స్థానిక పరిశ్రమ ఏర్పాటుకు మా ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్దంగా ఉన్నాం. స్టీల్ పరిశ్రమ స్థానికంగా నిర్మించడం వల్ల ఇక్కడి వేలాది మంది కార్మికులకు ఉపాధి అవకాశం లభిస్తుంది. స్టీల్ పరిశ్రమకు కావాల్సిన అన్ని వనరులు స్థానిక పరిసర ప్రాంతాలలో పుష్కలంగా ఉన్నాయి. పరిశ్రమ నిర్మించే వరకు ఉద్యమాలు తప్పవు.

- గౌనిఐలయ్య సీపీఐఎంఎల్ ఎన్‌డీ, జిల్లా కార్యదర్శి

వనరులు పుష్కలంగా ఉన్నాయి



బయ్యారంలో స్టీల్ పరిశ్రమకు కావాల్సిన వనరులు నీరు, విద్యుత్ రవాణా, బొగ్గు, డొలమైట్ బయ్యారం సమీప ప్రాంతాల్లో పుష్కలంగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో స్టీల్ పరిశ్రమ నిర్మించే వరకు ఉద్యమిస్తాం.

- గుగులోత్ కిషన్ నాయక్, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ

ప్రైవేట్‌పరం చేయవద్దు



మండల ప్రజలకు అన్యాయం చేసి స్టీల్ పరి శ్రమను బయ్యారంలో నిర్మించకుండా ప్రైవేట్ పరం చేసి దశాబ్దాలుగా తరలించే దోపిడిని పూర్తిగా అరికట్టాలి. స్థానికంగా స్టీల్ పరిశ్రమను నిర్మిస్తేనే తప్ప ఇక్కడి నుంచి తట్ట ఇనుపరాయిని కూడా తరలించే సమస్యే లేదు.

-నందగిరి వెంకటేశ్వర్లు, ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు

ఫ్యాక్టరీ నిర్మాణంతో ఉపాధి



బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల మండలంలోని గిరిజన ప్రజలకు ఉపాధి కలుగుతుందని అలాగే మండల అభివృద్ధి ఏర్పాటు జరుగుతుంది. అనేక మంది గిరిజనులు ఉపాధి లేక వలసలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

-వాసిరెడ్డి సుధీర్, మండల ఆదర్శ రైతు

బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు నిధులు పెంచాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో రెండవరోజు అంగన్‌వాడీల మహాధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు నిధులు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం మానుకోట తహసీల్ కార్యాలయం ఎదుట 48 గంటల మహాధర్నా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సభకు అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బెస్త సంపూర్ణ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ బుధవారం శాసనసభలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంగా ఐసీడీఎస్ రంగానికి నిధుల కేటాయింపు పెంచాలని కోరారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.18 వేలకు పెంచాలని వారి పెండింగ్ టీఏ, డీఏలు ఇతరత్రా వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు మంత్రులకు అనేక వినతిపత్రాలు ఇచ్చిన కానీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, ఎన్నికల ముందు ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. సమస్యలను పరిష్కారం చేయనిఎడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారి హల్యానాయక్ వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి దారా స్నేహ బిందు, సీఐటీయూ నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, తాడబోయిన శ్రీశైలం, దుండి వీరన్న అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పగిడిపాల తిరుపతమ్మ, స్వరూప, నీలా, లలిత, ధనలక్ష్మి, మంగ, శైలజ, ఉమా, వీరలక్ష్మి, జ్యోతి, పద్మ, సమ్మక్క, భద్రకాళి, సంధ్య, సలీమా, మల్లికాంబ, సరిత, రజిని, కవిత తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకవి జయరాజ్‌కు ఘన సన్మానం

- కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయం
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గణపురం అంజయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రముఖ వాగ్గేకారుడు ప్రజాకవి గొడిశాల జయరాజ్‌ను మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురం అంజయ్య-సుభాషిని దంపతులు ఘనంగా సన్మానించారు. ఘనపురం అంజయ్య దంపతుల పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడానికి జయరాజ్ ఉదయం అంజయ్య ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా అంజయ్య దంపతులు జయరాజ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. తన చిన్ననాటి మిత్రుడు, సహచర ఉద్యమ నాయకుడు, ప్రజా కవి జయరాజ్‌ను అంజయ్య దంపతులు శాలువాతో బట్టలు పెట్టి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విద్యార్థి ఉద్యమం నుంచి నాకు అత్యంత ఆప్తులు ఘనపురపు కుటుంబం వారని ఆ రోజుల్లోనే ఆదర్శ వివాహం చేసుకొని ఎంతోమందికి ప్రేరణ కల్పించారన్నారు. కడు పేదరికం నుంచి వచ్చి ఈరోజు ఒక ఉన్నతమైన స్థాయిలో ఉన్నారంటే వారు చేసినటువంటి కృషి ఎంతో గొప్పదన్నారు. అంజయ్య కుటుంబంలో ఇద్దరు కుమారులు వైద్యులుగా చేస్తూ సమాజంలో ఒక గుర్తింపు పొందిన డాక్టర్లుగా రాణిస్తున్నారన్నారు. అంజయ్య కుటుంబం ఎన్నో త్యాగాల ఫలితంగా ఈ స్థాయికి చేరిందన్నారు. అంజయ్య కుటుంబంలో తనకి ఎంతో సాన్నిహిత్యం, విడదీయరాని బంధం ఉందన్నారు. వామపక్ష విద్యార్థి ఉద్యమంలో రాజకీయంగా అరంగేట్రం చేసిన అంజయ్య తెలంగాణ ఉద్యమంలో తొలిదశ, మలిదశలో ఎన్నో పోరాటాలు చేశారని, విద్యార్థి ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. బీసీ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. తెలంగాణ ఉద్యమంతో పాటు బీసీల ఐక్యత అభివృద్ధి కోసం తనవంతు కృషి చేశారని కొనియాడారు. సమాజంలో మార్పు కోసం అడిగేసిన కాంగ్రెస్ పార్టీకి మహబూబాబాద్ జిల్లాలో అంజయ్య వెన్నుదన్నుగా ఉండి ముందుకు నడిపించారని, అధికారంలోకి తీసుకురావడానికి తన వంతు కృషి చేశారన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో నేడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో అంజయ్య కృషి పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఘనపురం అంజయ్య మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో జయరాజ్ లాంటి ఎంతో మంది కవులు కళాకారులు వాగ్గేయకారులు ఉద్యమాన్ని నడిపించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. వారి ఆటపాట నృత్యాలతో వెనుకబడిన తెలంగాణకు జీవం పోసి ముందుకు నడిపించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీతో కలిసి కళాకారులు చేసిన కృషి మరువలేనిదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆరుగ్యారంటీల అమలుతో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడానికి ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ పోతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమమన్నారు.



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచండి

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎపీవోలతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎన్ఆర్ఈజీఎస్) పనుల్లో వేగం పెంచి కూలీల సంఖ్య వంద శాతం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మార్చి 31 లోపు, జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులు కాలువ పూడికతీత, చెక్ డ్యాం నిర్మాణం, ఇంకుడు గుంతలు, తదితర అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సాల్ టోప్పో, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీవోలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ఠానునాయక్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

మార్చి 20న ఠాను నాయక్ 76వ వర్ధంతి

జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి

తెలంగాణ గిరిజన సంఘం పిలుపు

నవతెలంగాణ-మరిపెడ

నేటి యువత ఠానునాయక్ స్ఫూర్తితో ఉద్యమించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ పిలుపునిచ్చారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి తండాలో తెలంగాణ గిరిజన సంఘం సమావేశం బానోత్ రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ నేటి యువత ఠాను నాయక్ స్ఫూర్తితో ఉద్యమాలలో పాల్గొని గిరిజనుల హక్కుల కోసం, ప్రజా వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, భూస్వాములు, పెత్తందారుల దౌర్జన్యాలు, ఆగడాలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి గడగడ లాడించిన పోరాట యోధుడు ఠాను నాయక్ అని అన్నారు. మార్చి 20న ఠాను నాయక్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పాటు తండాలలో నిర్వహించాలన్నారు. . ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గుగులోతు శంకర్‌నాయక్, ధరావత్ రమేష్ నాయక్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

నవతెలంగాణ -మరిపెడ



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో మరిపెడ మండలం కోట్యా తండా గ్రామ పంచాయితీ పరిధిలోని చౌల తండాకు చెందిన తేజావత్ శ్రావణికి రూ.60 వేల విలువైన సీఎం రిలీఫ్ చెక్కును పెండ్లి రఘువీర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, మండల సీనియర్ నాయకులు భూక్యా వెంకన్న, నాయకులు గండి వీరభద్రం, తేజావత్ నాగు, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లింగాల గ్రామపంచాయతీ పరిధి కొడిశెల గ్రామంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు స్కూల్ టీచర్లు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తోలెం దేవదాస్ మాట్లాడుతూ.. మండలంలోని కాకుండా జిల్లా స్థాయిలో కొడిశల బాలల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ముందుండాలన్నారు. ప్రతి ఒక్కరు 10/10 జీపీఏ సాధించి భవిష్యత్తులో చిన్నతస్థాయికి రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రవీందర్, జగపతిరావు, దేవుల, యలం ఆదినారాయణ, చుక్కారావు, అశోక్, సాంబయ్య, భాస్కర్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణ, ఏఎస్ఎం సంధ్యారాణి, డిప్యూటీ వార్డెన్ చందా కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ - ములుగు

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన రైల్వే ఎస్ఐ తోట నాగరాజు తండ్రి ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం వారి నివాసంలో మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి , జిల్లా నాయకులు లక్కీ, పాడుగుల రామకృష్ణ పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఘన వీడ్కోలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయుడు తిరుపతి అధ్యక్షతన నిర్వహించారు. మాజీ ఎంపీపీ చింతల పల్లి మలహల్‌రావు హాజరై మాట్లాడారు. ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానిస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు సిహెచ్ శర్మ, ఎండి యాకూబ్ పాషా, ఐత మహేందర్, మానస, సవిత, సరిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయుడు రవీందర్, ఓఎస్ సందీప్ పాల్గొన్నారు.

పోస్టల్ బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట చలివాగులో ఇటీవల ప్రమాదవశాత్తు గల్లంతై చనిపోయిన వెల్లంపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వర్కర్ సొల్లేటి రాములు కుటుంబానికి రూ.10లక్షల ప్రమాద భీమా చెక్కును మంగళవారం వెల్లంపల్లి గ్రామంలో పోస్టల్ డిపార్మెంట్ వారు అందించారు. కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ హనుమంతు, భూపాల పల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఇండియా పోస్ట్ పేమెంట్ మేనేజర్ ప్రమోద్ లింగమూర్తి, నరేష్, మెయిల్ ఓవర్సీర్ సురేష్, నరేష్, స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఎంపీడీవో అనిత, ఎంపీఓ సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, ఉప సర్పంచ్ కూర రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీనే దళిత వ్యతిరేక పార్టీ

బీఆర్ఎస్ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-గణపురం

కాంగ్రెస్ పార్టీనే దళిత వ్యతిరేక పార్టీ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దళిత ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారన్నారు. అగ్ర కులస్తులకు పెద్దపీట వేసింది, దళితులను సేవకులుగా చూసిన నీచమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో దళిత నాయకులకు సరైన గౌరవం లేదని, ఇప్పటివరకు మాదిగ కులస్తులకు ఒక్క మంత్రి పదవిని కూడా ఇవ్వకుండా దళితులను అవమానించిందన్నారన్నారు. దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అమర్యాదగా మాట్లాడింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీనే అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆయన స్పీకర్‌పై ఏక వచనంతో ఎక్కడ కూడా మాట్లాడలేదని అన్నారు. ఆయన సస్పెన్షన్ అన్యాయం అన్నాను . కేటీఆర్ యువసేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ పిన్నింటి మణిదీప్ రావు ఉన్నారు.



తల్లిదండ్రులకు పాద పూజ కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్‌పూర్ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు పి. సరిత మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో విలువలతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. సీనియర్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మడక మధు మాటాడుతూ.. 10 జీపీఏ సాధించిన వారందరికి ఒక్కొక్కరికి రూ. 5వేల సహాయం అందజేస్తానని అన్నారు. బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుధారాణి, సరితా దేవి,హెూలీ పాషా, శ్రీనివాస్ వసుదప్రియ, ఇ వీరేశం,లీలరాణి, ఫర్హానా కౌసర్, రజిత, సాహెద బేగం , ప్రసూనా, పూర్ణిమ, ఆంజనేయులు పాల్గొన్నారు.

జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శాస్త్రాల తిరుపతి, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి తస్మాత్ జాగ్రత్త పోస్టర్ ఆవిష్కరించారు. నేటి సమాజంలో కొన్నిచోట్ల బాల్యవివాహాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడం వల్లే బాలిక సంపూర్ణ ఎదుగుదల సాధ్యమని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలన బాల కార్మికుల నిర్మూలన, బాలికల అపహరణలేని భారతదేశ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు.

నిందితుడికి జైలు శిక్ష, జరిమానా

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని మహబూబ్ పల్లికి చెందిన అరేనేని నరేష్ 2015లో మండలానికి చెందిన ఒక వివాహితపై అత్యాచారం చేసినందుకు గాను అప్పుడు స్టేషన్ హౌస్ ఆఫీసర్ అడవి ముత్తారం పోలిస్‌స్టేషన్ ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశాడు. అప్పటి కాటారం సీఐ మహేష్ దర్యాప్తు పూర్తి చేశారు. ఈ కేసులో పిపి శ్రీనివాస్ తన వాదనలు వినిపించగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్ట్ న్యాయమూర్తి పి నారాయణ బాబు మంగళవారం నిందితుడికి 10 సంవత్సరముల ఆరు నెలల జైలు శిక్ష, రూ.1500 జరిమానా విధించారు. సదరు వ్యక్తిని చర్లపల్లి జైలుకి తరలించారు. దర్యాప్తు నిర్వహించిన అధికారులను, కోర్టులో సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి శిక్ష పడే విధంగా కృషి చేసిన కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డిని, కాటారం సీఐ నాగార్జున రావు, ఎస్‌బిపి మహేందర్ కుమార్‌ను, కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే అభినందించారు.

డిస్ట్రిబ్యూటర్‌పై చర్యలు తీసుకోవాలి

: సీపీఐఎంఎల్ లిబరేషన్

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల శివారు ప్రాంతంలో కసరవేణి కుమార్ అనే రైతు ఎకరం భూమిలో సేఫ్ జీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఇచ్చిన 1010 విత్తనాన్ని వరి నాటు వేశాడని, కానీ వరి గొలుసు రాలేదని సదరు డిస్ట్రిబ్యూటర్ పై చర్యలు తీసుకోవాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ కోరారు. బాధిత రైతు పంట పొలాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక పండించిన పంటకు పెట్టుబడి రాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యం తప్ప మరొకటి కాదన్నారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఆందోళన కొనసా గిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడి రాజు, రైతు కసర వేణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కన్వేయర్ బెల్ట్ మట్టి రోడ్డు నిర్మాణం పట్ల ప్రజల హర్షం

- వాహనదారులకు తగ్గిన దూరభారం



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రయాణించే దూరం సగానికి సగం తగ్గుతుండటంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కన్వేయర్ బెల్ట్ మట్టి రోడ్డుపై ప్రయాణించడానికి వాహనదారులు మొగ్గు చూపుతు న్నారు. తాడిచర్ల ఓపెన్ కాస్ట్ బొగ్గును భూపాలపల్లి జిల్లా చెల్పూర్ జెన్కోకు కన్వేయర్ బెల్ట్ ద్వారా తరలించడానికి కన్వేయర్ బెల్ట్ నిర్మాణానికి అవసరమైన భూమిని ఆటవీశాఖతో పాటు మండలంలోని కాపురం, ఆన్సాన్పల్లి, భూపాలపల్లిలోని జంగేడు, కొంపల్లి గ్రామాలకు చెందిన రైతుల వద్ద నుంచి అవసరమైన భూమిని జెన్కో సేకరించింది. కన్వే యర్ బెల్ట్ నిర్మాణంలో భాగంగా కాపురం చెరువు నుంచి భూపాలపల్లి కాసింపల్లి అన్సాపల్లి, నాచారం గ్రామాలను అనుసంధానం చేస్తున్న జెన్కో సంస్థ మట్టితో రోడ్డును ఏర్పాటు చేసింది. ఈ బెల్ట్ రోడ్డు గుండా తాడిచర్ల, మల్లారం, చిన్న తూండ్ల, పెద్ద తూండ్ల, మంథని తదితర గ్రామాలకు సంబంధించిన ప్రజలు భూపాలపల్లి వైపునకు వెళ్లాడానికి దూరభారం తగ్గుతుండంతో ఈ కన్వేయర్ బెల్ట్ రహదారి ప్రయాణానికి మొగ్గు చూపుతున్నారు. మంథని నుంచి భూపాలపల్లికి వెళ్లాలంటే కాటారం మీదుగా 60 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కానీ ఖమ్మంపల్లి తాడిచర్ల మీదుగా కేవలం 30 కిలోమీటర్ల లోనే భూపాలపల్లికి చెరుకుంటున్నారు. ఈ రోడ్డు గుండా నిత్యం భూపాలపల్లి నుంచి ఓపెన్‌కాస్ట్‌లో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు ప్రయణిస్తున్నారు. అలాగే తాడిచర్ల, కాపురం, మల్లారం, చిన్నతూండ్ల, మంథని, గోదావరిఖని తదిత ప్రాంతాలకు చెందిన ప్రజలు పనుల నిమిత్తం భూపాలపల్లికి వెళ్లడానికి ఈ బెల్ట్ రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్నారు. అలాగే అన్సాన్పల్లి, తాడ్వాయి, నాచారం గ్రామాల ప్రజలు మండల కేంద్రం తాడిచర్ల ప్రభుత్వ కార్యాలయాలకు తక్కువ దూరంలో చేరుకుంటున్నారు. ఈ రోడ్డుతో వాహనదారులకు సమయంతో పాటు ఇంధన ఖర్చులు భారీగా ఆదా అవుతున్నాయి.

సేకరించిన భూముల వివరాలు...

కన్వేయర్ బెల్టు ద్వారా భూపాలపల్లి జెన్కో కు బొగ్గు తరలించడానికి రోడ్డు నిర్మాణంతోపాటు, కన్వేయర్ బెల్టు నిర్మణానికి అవసరమైన భూమిని జెన్కో సేకరించింది. మండలంలోని కాపురం శివారులో ఫారెస్ట్ భూమితోపాటు కాపురం,అన్ సాన్ పల్లి, భూపాలపల్లితోపాటు జంగెడు, కొంపల్లి గ్రామాల రైతుల వద్ద నుంచి 51 ఎకరాల పై చిలుకు భూమిని సేకరించారు. కాపురం గ్రామంలో రైతుల వద్ద 7.05 ఎకరాల భూమిని, అన్‌సాన్‌పల్లిలో 2.31 ఎకరాలు, భూపాలపల్లిలోని జంగెడులో 23 ఎకరాల పై చిలుకు,కొంపల్లిలో 12.39 ఎకరాలను రైతుల వద్ద నుంచి సేకరించారు.కొంపల్లి మినహా ఎకరాకు రూ.14 లక్షల చొప్పున రైతులకు నష్టపరిహారం అధికారులు చెల్లించారు. ఇప్పటికే కాపురం చెరువు నుంచి భూపాలపల్లి జంగెడు వరకు జెన్కో అధికారులు మట్టి రోడ్డు వేయడంలో భూపాలపల్లి ప్రయాణం కొనసాగుతోంది.

అభ్యసన ఫలితాలు సాధించేలా బోధన చేయాలి

- ఎస్‌సీఈఆర్టీ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ ఎస్ఎం అహ్మద్



నవతెలంగాణ - ములుగు

అభ్యసన ఫలితాలు సాధించేలా బోధన చేయాలని ఎస్‌సీఈఆర్టి ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ ఎస్ఎం అహ్మద్ అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బండారుపల్లి తెలంగాణ మోడల్ స్కూల్, మల్లంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతో పాటు వెంకటాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జవహర్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి మార్గ నిర్దేశం చేశారు. బోధన అభ్యసన ప్రక్రియలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను ఉపయోగించాలని, పాఠశాల లైబ్రరీ, ఇటీవల ప్రారంభించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సమర్థవంతంగా ఉపయోగించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతి విద్యార్థికి ప్రతి పాఠ్యాంశం పట్ల అవగాహన ఉండాలని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. మార్చి 31 లోగా ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐ ఎఫ్ ఎండ్ లైన్ టెస్ట్ నిర్వహించాలన్నారు. ఫలితాలు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ గ్యాదరి రమాదేవి, ఎస్ఆర్పి షేక్ హాజీ నూరాని తదిర ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను పకడ్బందీగా అమలు చేయాలి

- బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కార్మికుల హక్కులను పకడ్బందీగా అమలు చేయాలని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొమరయ్య భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో యూనియన్ జిల్లా 3వ మహాసభ ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రవీణ్ కుమార్ హాజరై ప్రసంగించారు. గ్రామాలలో మండలాలలో జిల్లాలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలు సెంట్రింగ్ వర్కర్స్, ఎలక్ట్రీషన్, ప్లంబర్, పెయింటర్స్ కార్పెంటర్స్, మార్బుల్ వర్కర్ తదితర రంగాలలో పనిచేసే కార్మికులందరిని గుర్తించి వారి హక్కుల కోసం పోరాడాలన్నారు. కార్మికులకు అడ్డాలు లేని ఏరి యాల్లో తహసీల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అడ్డాల కోసం షెడ్లు నిర్మించేలా ప్రజావాణిలో దరఖాస్తు చేయాలని కోరారు. కార్మికులకు ప్రమాదం జరిగితే ఇప్పుడు ఇస్తున్న 6లక్షల30వేల రూపాయలు కాకుండా 10లక్షల రూపాయలు, పాక్షిక శాషిత అంగవైకల్యం చెందితే రూ.5లక్షలు ఇవ్వాలని వివాహ డెలివరీ ఖర్చులకు రూ.30వేల చొప్పున కాకుండా రూ.లక్ష చొప్పున ఇవ్వాలన్నారు. మెడికల్ బెనిఫిట్ క్లైమ్‌ను ఆపివేశారని తక్షణం దాన్ని కొనసాగించాలని అన్నారు. తక్షణం తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్ రూ.6000 అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ గృహాలు కార్మికులందరికీ అందజేయాలన్నారు. ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ పోరాటాల ఫలితంగా భూపాలపల్లికి అసిస్టెంట్ లేబర్ ఆఫీసును తీసుకురావడం జరిగిందని తెలిపారు. మహా సభలో పలు అంశాలను చర్చించి తీర్మానాలను ఆమోదింప చేశారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కుడుదుల వెంకటేష్ బండారి లావణ్య నారాయణ, వై రాము,పి శ్రీనివాస్,రమేష్, ఈర్ల రవి, జిల్లా పెళ్లి సతీష్, మమత, అనిత, వసంత, కాగిత పద్మ, గామిడి మల్లక్క, బల్ల శ్రీకాంత్, కుమారస్వామి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ లోపాలు సవరించాలని బీఎంఎస్ నిరసన



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో లోపాలను సవరించాలని కోరుతూ మంగళవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, జయశంకర్ భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ అశోక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 6 జనవరి 2025న జరిగిన ప్రీ-బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రికి భారతీయ మజ్దూర్ సంఘ్ ఇచ్చిన సూచనలు పూర్తిగా అమలు కాలేదని అన్నారు. ప్రస్తుత బడ్జెట్ నుండి 75 లక్షల మందికి పైగా ఇపిఎస్ 95 పెన్షనర్లకు ఎలాంటి ఉపశమనం లభించలేదని అన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌లో 100శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం ద్వారా ప్రభుత్వ ఆస్తుల అమ్మకానికి మార్గం తెరిచిందన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్ 158వ కార్యవర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వ్యతిరేకిస్తున్నదన్నారు. ఈపీఎఫ్ జీత పరిమితిని రూ.15,000 నుంచి రూ.30000కు పెంచాలన్నారు. ఈఎస్ఐసీ జీతం పరిమితిని రూ.21000 నుంచి రూ.42000కి పెంచాలని, ప్రభుత్వ ఆస్తుల విక్రయాలపై తక్షణ నిషేధం విధించాలని అన్నారు. బీమా/ఆర్థిక రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను నిషేధించాలని, స్కిల్డ్ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతం, సామాజిక భద్రత కల్పించాలని, అసంఘటిత రంగానికి తగినన్ని నిధులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదించకుంటే 2025 మార్చి 18న జిల్లా స్థాయి నిరసన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిప్యూటీ కమిషనర్ ద్వారా ప్రధానమంత్రికి మెమోరాండం పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వి సుజెందర్, కార్యదర్శి రేణుకుంట్ల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, పంద్రాల మల్లయ్య, రఘుపతి రెడ్డి, కొట్టూరి మల్లేష్, రాజు ముదిరాజ్, తాండ్ర మొగిలి, బిక్షపతి, సురేష్ , పసుల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

లంక భూములలో అక్రమ పట్టా...

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని ఇప్పగూడెం(జెడ్)లో గిరిజనులు సాగు చేసుకునే లంక భూములలో గిరినేతులుఅక్రమంగా దొంగ పట్టాలు పొందిన ఖమ్మం పట్టణవాసి దాచేపల్లి సూర్యకుమారి, పాత్రాపురం గ్రామ నివాసి దూడ సుదర్శన్ రెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, వారి పట్టాదారీ పాస్ రద్దు పరచాలని సీపీఐ(ఎం) మండల కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ లక్ష్మిరాజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ సుమారు 300 ఎకరాలు రామచంద్రాపురం, అంకన్నగూడెం, వీరభద్రవరం గ్రామాలకు చెందిన చిన్న సన్న కారు 130 కుటుంబాలు ఆదివాసి గిరిజన రైతాంగం గత 50 ఏళ్లగా సాగు చేసుకుం టున్నారని అన్నారు. రామచంద్ర పురం గ్రామానికి చెందిన ఒక భూస్వామి ఆధీనంలో పై మూడు గ్రామాల గిరిజన రైతాంగం భూస్వామి పై మూడు సంవత్సరాల పాటు న్యా య పోరాటం చేసి గెలిచి భూములను దక్కించుకున్నారని గుర్తు చేశారు. గిరిజన రైతాంగం అంతా ఉమ్మడిగా 1973 -74 సంవత్సరం నుండి గిరిజన సొసైటీగా ఏర్పడి 1975 నుండి కుంజ మల్లయ్య, చిడెం సమ్మయ్య, బొగ్గుల రాం బాబు, కొరసా భుజంగరావు సొసైటీకి చైర్మన్‌గా వ్యవహరించారని అన్నారు. వారి ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ సహాయ సహకారాలతో 100శాతం సబ్సిడీ ద్వారా విత్తనాలు, ఆయిల్ ఇంజన్లు, గొట్టాలు, నాటు పడవలను ఐటిడిఏ గిరిజన రైతుల వ్యవసాయానికి సహాయం అందిం చిందని అన్నారు. 50 ఏళ్లుగా సాగు చేస్తున్న గిరిజన రైతు లకు పట్టాలు అందలేదని, ఈ భూములలో గిరిజనేతరులు పట్టాదార్ పాస్ బుక్కులు పొందారని అన్నారు. లంక భూములలో ఇటీవల ఇసుక మేటలు వేయడంతో మండలంలోని ఇసుక బకాసురులు, అవినీతి రెవెన్యూ అధికా రులతో పాటు సిబ్బంది, కుమ్మక్కై అక్రమ మార్గంగా, ఎఫ్ ఎంబిలు, మ్యాపులు, నకిలీ నక్షాలు, అడంగల్లు తయారు చేసి రెవిన్యూ రికార్డులు మార్చి అక్రమంగా సర్వేనెంబర్ 25, 26, 27లో సుదర్శన్ రెడ్డి, సూర్య కుమారులకు 35 ఎకరాలు రెవెన్యూ రికార్డులు ఎక్కించారని ఆరోపించారు. ఈ రికార్డులు తారుమారు అంతా 2020లోనే జరిగిందని అన్నారు. నాటి తాసిల్దార్, సర్వేయర్, అగ్రికల్చర్ ఆఫీసర్, తోపాటు జిల్లా జాయింట్ సర్వే నిర్వహించిన బృందంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు కుమ్మరి శీను, కట్ల చారి, గొంది రమణయ్య పాల్గొన్నారు





పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

భూపాలపల్లి ఆర్డీఓ రవి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 21 నుండి ఏప్రిల్ 2వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని భూపాలపల్లి ఆర్డీఓ రవి సూచించారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల తో పాటు భూపాలపల్లి జడ్పీ హైస్కూల్, జంగేడు జడ్పీ హైస్కూల్ ను సందర్శించారు. పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆహార ఏర్పాట్లపై భోజనశాలను పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట భూపాలపల్లి తహసిల్దార్ వి. శ్రీనివాసులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

పది పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

మండలంలో 298 మంది విద్యార్థులు..

21 తేదీ నుంచి పరీక్షలు..

మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు



నవతెలంగాణ -తాడ్వాయి

ఈనెల 21 నుంచి నిర్వహించినున్న పదో తరగతి పరీక్షలకు ఉన్నత అధి కారుల ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా మండల విద్యాశాఖ పటిష్ట ఏర్పాట్లు చేసిందని మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు-4, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో- 4, ఒకటి కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల సంఖ్య 298 మంది విద్యార్థులు. వీరికి గాను మండల కేంద్రంలోని ఇందిరానగర్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల, మేడారం ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాల రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి ఎగ్జామ్స్ సెంటర్ కు ఓ చీఫ్ సూపర్డెంట్, డిపార్మెంటల్ ఆఫీసర్ తో పాటు 20 మంది ఇన్విలేటర్లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగే పరీక్షలకు విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచిం చారు. ఎలక్ట్రానిక్ వస్తువులను కేంద్రాల్లోకి అనుమతించరని, పరీక్ష కేంద్రాల్లో విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు సైతం సెల్‌ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేస్తున్నా మని పేర్కొన్నారు. విద్యార్థులు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ నెంబర్ 99666 00678ను సంప్రదించాలని సూచించారు.

అసభ్యకరంగా మాట్లాడిన గీతారెడ్డిపై ఫిర్యాదు

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్

నవతెలంగాణ - ములుగు

సామాజిక మాధ్యమాల్లో మంత్రి సీతక్క పై అసభ్య పదజాలంతో దూషిస్తూ పోస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకురాలు చింతల్ గీతారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ మంగళవారం ములుగు పోలీసు స్టేషన్ లో ఎస్సై వెంకటేశ్వర్‌రావుకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం సీతక్క సాటి మహిళా అనే గౌరవం లేకుండా సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో పోస్ట్ చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పోలీస్ యంత్రాంగం చింతల గీతారెడ్డి పోస్టును చదివి, వారిపై కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిచారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు ఓంప్రకాష్, జిల్లా బీసీ సెల్ కోశాధికారి ఓడ రాజు, ఎస్సిసెల్ జిల్లా కార్యదర్శి మాదారపు రాజు, ఎస్సిసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, సమ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏస్సీ వర్గీకరణ తప్పులతడకగా చేయొద్దు

తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింతా కృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎస్సీ వర్గీకరణలో తప్పుల తడకగా చేయవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తున్నట్లు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎలగందుల మొగిలి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షా ఉద్యమకారులకు పూలమాల వేసి ఆయన మాట్లాడారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ కు షమీమ్ అక్తర్ కమిషన్ రిపోర్టులో కొన్ని కులాలకు తప్పుడు గ్రూపులో చేర్చడం మూలంగా షెడ్యూల్ కులాలలోని చిన్న కులాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. షెడ్యూల్ కులాలలోని 59 కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం గ్రూపుల్లో చేర్చాలని చెప్పినప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. షెడ్యూల్ తెగలలోని వర్గీకరణకు కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెలలో తుడుం దెబ్బ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని కోరారు. వీరి దీక్షకు ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ మద్దతు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నేత, లిదళిత రత్నలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య, ముస్లిం మైనారిటీ జమాతే మండల నాయకులు మహమ్మద్ దాదాభాయ్, మహమ్మద్ షారుఖ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్, మంగలి హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా నాయకులు దేవరకొండ ఏడుకొండలు మహాజన్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగుపైడి, ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు

7

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలను కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలీంకో సంస్థ కార్పొరేషన్ సహకారంతో, జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 66 మంది దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకారణాలను వారికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, దానిలో భాగంగానే ఈ సహాయ ఉపకరణాలను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, అలింకో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-జనగామ

నేషనల్ హెల్త్ మిషన్‌లో గత మూడేళ్లుగా పీహెచ్‌సీ స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఎంఎల్ హెచ్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పి స్తూ ప్రభుత్వం రూ.44 వేల వేతనం ప్రభుత్వం చెల్లించాలని నేష నల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గబ్బేట గోపాలరెడ్డి భవన్ లో జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రామ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కనీస వేతనచట్టం ప్రకారం జీతాలు అమలు చేయకుండా అతి త క్కువ జీతాలతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే, ఏఐటీయూసీ జిల్లా గౌర వాధ్యక్షులు సిహెచ్.రాజారెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ప్రకారం ఉద్యోగులం దరికీ సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంత రం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కేతవత్ మహేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా పులిలావణ్య, ఉపాధ్యక్షులుగా బొల్లం జెస్సికా, ప్రధాన కార్యదర్శి కీర్తన, ప్రవళిక సహాయ కార్యదర్శి గా ప్రశాంత్, కోశాధికారిగా శిరీష, మమత ముఖ్య సలహాదారులుగా గంగరబోయిన జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.లిఖితరాణిను ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనగాం జిల్లా అధ్యక్షురాలు గంగరబోయిన జ్యోతి, ప్రధాన కార్యదర్శి ఎ.గణేష్, ఎంఎల్‌హెచ్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలంలోని నిరుద్యోగ యువత యువవికాసం పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదు నాగరాజు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువత యువకులకు ఆర్థిక సహాయం అందిం చేందుకు ప్రజా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మండ లంలోని యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు గ్రామ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రక్కన ఉన్న స్మశాన వాటికకు వేళ్లే దారికి సీసీరోడ్డు పనులను మండల కాంగ్రెస్ నాయకులతో క లిసి ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 30లక్షల నిధులు మంజూరు చేసి నందుకుగాను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్ర కాశ్‌రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికి రాల వాసు, బరుపట్ల కిరీటి, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు రేవూరి జైపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాడబోయిన రమేష్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి.ఖాజా, మాజీ సర్పంచ్ బూర రాజేందర్, గ్రామపార్టీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల కాంగ్రెస్ నాయకులు గుండెబోయి న శ్యామ్, వడ్డేపల్లి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

నాయకత్వ శిక్షణకు పేరు నమోదు చేసుకోవాలి

పరకాల : రాజకీయాలలో ఉండి, గతంలో ఏదైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిఓడిన, గెలిచినవారు, భవిష్యత్తులో పోటీ చేయాలనుకునేవారి కోసం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ నాయకత్వ శిక్షణ కార్యక్రమాన్ని ఒక్కరోజు నిర్వ హించనున్నట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోమల తెలిపారు. ఆసక్తి కలిగిన 18 నుండి 35 ఏళ్ల గల మహిళలు, రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న వారు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కొమ్మూరి

నవతెలంగాణ-నర్మెట్ట

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కొమ్మూరి ప్రతాపరెడ్డినని జనగామ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం నర్మెట మండలం వెల్దండ గ్రామంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్‌డీఎఫ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.25 లక్షలతో సీసీ రోడ్డుకును. జిల్లా ఉపాధ్యక్షుడు గంగ నరసింహారెడ్డి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో నర్మెట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, నా యకులు బైరగోని అంజయ్య,పెద్దమాతరి నరసింహులు, ఆగమల్ల పద్మ, మార్క మహేష్ గౌడ్, మోహన్‌రెడ్డి, అంజయ్య, మార్క చంద్రకళ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పాలకుర్తి : పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకే ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఉస్మానియా రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట నర్సయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండ మల్లయ్య తో కలిసి మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య మాట్లాడారు.

మోడీ ప్రభుత్వ విద్యారంగ సంస్కరణలు దేశానికి ప్రమాదకరం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బిజెపి ప్రభుత్వం విద్యారంగం, విశ్వవిద్యాలయాల్లో తీసుకువచ్చే సంస్కర ణలు దేశ సమైక్య స్ఫూర్తికి ,లౌకిక వ్యవస్థ మనుగడకు ,ప్రజల ఐక్యతకు, దేశ అభివృద్ధికి ప్రమాదకరంగా మారుతున్నదని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పిడిఎస్ యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కెయు లైబ్రరీ నుండి రెండవ గేటు వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించటం జరిగింది. అనంతరం కామర్స్ సెమినార్ హాల్ లో పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పథ్వీ అధ్యక్షతన యూనివ ర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ వై.వెంకయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం విద్యారంగ నిర్వ హణ పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిన అధికారాలను కాలరాసే హక్కు కేంద్రానికెక్కడిదని ప్రశ్నించారు.దేశ అభివద్ధి ,సమాజ పురోభివద్ధి ధ్యేయంగా విద్య రంగంలో సంస్కరణలు తీసుకురావాల్సిన మోడీ ప్రభుత్వం, దేశంలో మతోన్మాదఅభివద్ధి, పెట్టుబడిదారుల ప్రయోజనాలే ధ్యేయంగా సంస్కరణలకు పూనుకోవటం చాలా దుర్మార్గమన్నారు.దేశంలోని విద్యావేత్తలు మేధావులు ప్రజాస్వామిక వాదులు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు, సూచనలు తీసుకోకుండా ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో నూతన జాతీయ విద్యా విధానం- 2020, యూజీసీ నూతన ముసాయిదా- 2025 తీసుకు వచ్చిందని తీవ్రంగా ఆక్షేపించారు.దేశంలో, రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివద్ధికి ,నాణ్యమైన పరిశోధనలకు సరిపడా నిధులు కేటాయించకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వతంగా భర్తీ చేయకుండా విశ్వవిద్యాలయాలను పూర్తి సంక్షోభంలోకి నెట్టి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయి యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ లను నియమించే అధికారం గవర్నర్లకు అప్పగించడం రాజ్యాంగానికి విరుద్ధమని, ఎలాంటి బోధనా అనుభవం లేని వారిని సైతం వైస్ ఛాన్సలర్ లుగా నియమించుకోవచ్చననే నిబంధనను ముసాయిదాలో చేర్చడం అంటేనే భవిష్యత్తులో ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు యూనివర్సిటీ లను అప్పగించే కుట్ర కోణం దాగిఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యల వలన విశ్వవిద్యాలయాల మనుగడ, స్వయం ప్రతిపత్తి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోల మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో మనువాద రాజ్య స్థాపనలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వవిద్యాలయాలను ప్రైవేటీకరిస్తూ, దళిత గిరిజన, బహుజన వర్గాల విద్య, ఉద్యోగ రిజర్వేషన్ అవకాశాలకు గండి కొడుతున్నదనే విషయాన్ని నేటి విద్యార్థి ,యువత గ్రహించాలన్నారు. పాలకులు అనుసరించే విద్యారంగ వ్యతిరేక సంస్కరణలపై విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులుబి. నరసింహారావు, భాస్కర్, ఎర్ర అఖిల్, నరేందర్ ,సాయి, సహాయ కార్యదర్శులు వెంకటేష్, సంధ్య, రాకేష్, సురేష్, కోశాధికారి మహేందర్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, రాష్ట్ర నాయకులు పి.అనూష, కేయూ అధ్యక్షులు బి.బాలకష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య, గణేష్, యాదగిరి, వంశీ, వినయ్, శ్రీజ, సాధన, మల్లేష్, చారి, పెరియార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-ధర్మసాగర్



వర్ధిని ఫౌండేషన్ వారి సహకా రంతో ధర్మసాగర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రానున్న పరీక్ష ల దృష్ట్యా ఎగ్జామ్స్ సక్సెస్‌కిట్‌ను యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక విన్ను, కడియం యువసేన సోషల్ మీడియా ఇంచార్జ్ ఎండి.హఫీజ్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, ముఖ్య అతిథిగా పాల్గొనీ విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వర్ధిని ఫౌండేషన్ సభ్యు లు తన్నీరు రమేష్,గంటే సాంబరాజు, ప్రధానోపాధ్యాయులు మురళీ, ఉపా ధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

నవతెలంగాణ-ధర్మసాగర్



మండల మాజీ పిఎసిఎస్ చైర్మన్ బేరె వీరన్న కుమారుడు బేరె నవీన్ మంగళవారం హైదరాబాద్ లో అనారోగ్యం కారణంగా మతిచెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి లోనై హుటాహుటినవారి పార్థీవదేహాన్ని సందర్శించి, పూల మాలలు సమర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిన్న వయసులో ఇలా జారిగడం చాలా బాధకరమని, వారు లేని స్థానాన్ని ఎవరు పూడ్చలేరని, కారణాలు ఏమైనాప్పటికీ వారు హఠాత్ మరణం తీరనిలోటు అని వీరన్న కు ఆయన ధైర్యం చెప్పి ఓదార్చారు. వారితోపాటు బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గుడి వెనుక దేవేందర్, మాజీ సర్పంచ్ జోగు శేఖర్, నాయకులు, బేరా హరీష్ బేర మధుకర్, మహేందర్, దేవేందర్ తదితరులు ఉన్నారు.

ఎండిన పంటల వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తాం

జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



భూగర్భ జలాలు అడుగంటడం తో ఎండిన పంటల వివరాలను ప్ర భుత్వానికి నివేదిక సమర్పిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి రామారా వు నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని విసునూరులో క్షేత్ర స్థాయిలో వరి పంటల సాగును పాలకుర్తి సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ స హాయ సంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావునాయక్ మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంట డంతో పంట పొలాలకు సాగునీరు అందడం లేదని తెలిపారు. బోరు బావులు పూర్తిగా ఎండిపోవడంతో పంట పొలాలు నెర్రెలు భారాయని అన్నారు. పంట పొలాలను కాపాడుకునేందుకు రైతులు ఆరుతడి సాగుపై దష్టి పెట్టాలన్నారు. ఎండిన పంటలపై వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. అనంతరం పాల కుర్తిలో గల రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రామారావుత పాటు పరశురాం నాయక్, ఏఈఓలు పాల్గొన్నారు. ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త హరికాంత్ మాట్లాడుతూ వేసవి పంటలపై రైతులు యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శరత్ చంద్ర, ఏఈవోలు జాటోతు రాధిక, ముత్తినేని వెంకటేష్, దీపక్, కీర్తి, మహేష్, కీర్తి స్నేహ, లక్ష్మీ ప్రవళిక తోపాటు రైతులు పాల్గొన్నారు.

సీఎం వ్యాఖ్యలు సరికాదు

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు డిఏ బకాయిలు, పిఆర్సి అమలను అడగొద్దని సీఎం వ్యాఖ్యానించడం సరికాదని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉ పాధ్యాయులకుడీఏలు చెల్లిస్తామని,పిఆర్సిని వెంటనే ప్రకటిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని తెలిపారు.

నవతెలంగాణ
8
మహబూబాబాద్
బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

వైద్య సిబ్బంది నిరసన

నవతెలంగాణ-తొర్రూర్



తొర్రూరు పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ భవన సముదాయంలో గత ఏడు సంవ త్సరాలుగా కొనసాగుతున్న హెల్త్ సబ్ సెంటర్ ను ఖాళీ చేయమనడం సరికాదని ఆరోగ్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రం ఎదుట వైద్య, ఆరోగ్య సిబ్బంది నిరసన తెలిపారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో సబ్ సెంటర్ ఇన్‌ఛార్జ్ ఎంఎల్‌హెచ్‌పీ పి.వెన్నెల ఎఎన్ఎం బి.శ్రీలత ఆశా కార్యకర్తలు రేణుక, ఎం.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

నవతెలంగాణ-బయ్యారం:




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలకు సిద్ధమవుతున్న సందర్భంగా వారికీ మంగళవారం మండల కేంద్రానికి చెందిన కాంట్రాక్టర్, మాజీ ఉప సర్పంచ్ కత్తి రమేష్ సహృదయ భావంతో విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు. విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాజీ జడ్పీటీసీ సభ్యులు గౌని ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు పలు సూచనలు చేసి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి భిక్షం, తెలంగాణ బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి గండు సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ సర్కార్

రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంత రావు


నవతెలంగాణ-బయ్యారం:



వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కేంద్ర మోడీ సర్కార్ కట్టబెడుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఎఐకేఎస్ మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభ మంగళవారం మండల కేంద్రంలోని కోదండరాం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈమూడవ మహాసభ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ..దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి మోడీ ప్రభుత్వం చేస్తుందన్నారు. దేశంలో మొట్టమొదటి రైతు సంఘంగా ఏఐకేఎస్ అనేక రైతాంగ సమరశీల పోరాటాలకు నిలిచిందన్నారు. రైతన్నకు అండగా నిలుస్తున్నది రైతు సంఘం అన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గిస్తున్న బిజెపి ప్రభుత్వం రైతాంగానికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. నిజామాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈమహాసభలో సీపీఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వరరావు, మేక వీరన్న, సారిక శ్రీనివాస్, నాదెళ్ల పద్మ, కళింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మడిపల్లి నాంచారి మడూర్ గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. మడిపల్లి గ్రామంలోని మాజీ సర్పంచ్ అంజలి ఐలయ్య తండ్రి చనిపోగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం నాంచారి మడూరు గ్రామానికి చెందిన స్థానిక జర్నలిస్ట్ ఆకుతోట యాకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో అతని కుటుంబాన్ని పరామర్శించి యాకన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరలోనే కోలుకొని మళ్ళీ తన పూర్వ స్థితికి రావాలని ఆకాంక్షించారు ఎలాంటి సాయం అవసరమైన తాము అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో రామా సహాయం, కృష్ణ కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమన్న గౌడ్, మేకల కుమార్, తూనం శ్రావణ్ బసవ బోయిన మహేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ నలుగురి రామలింగం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్




తొర్రూర్ పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకున్ని, బాధిత కుటుంబాలను మంగళ వారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. తొర్రూరు పట్టణంలోని 12వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుకుంట్ల నరసయ్యని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. నరసయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు తగిన వైద్యసాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల మరణించిన జాలిగామ సత్తయ్య ఇంటికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబాన్ని ఓదార్చారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయాలి

- తాగునీటి, సాగునీటి ఎద్దడి తీర్చాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గార్ల:

రాంపురం చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి, ముల్కనూరు సమీపంలో మున్నేరు ప్రాజెక్టుల నిర్మాణానికి మార్చి బడ్జెట్ లో నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతి లు డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో మంగళవారం వీపీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అ పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి బడ్జెట్‌లో నిధుల మంజూరుకు



స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సీఎం దృష్టికి తీసుక వెళ్ళాలని కోరారు. స్థానిక చెక్ డ్యాంలో నీరు పూర్తిగా ఎండిపోయిందని, పశువులకు త్రాగునీరు లేక, యాసంగి పంటలకు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, చెక్ డ్యాంకు శ్రీరాం సాగర్ నీటిని విడుదల చేయాలని, పట్టణ ప్రజల కు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు ముప్పై పడకల ఆసుపత్రి లో అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు అందించడానికి పూర్తి స్థాయి వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరారు. కేంద్రంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేసేందుకు పోరాటాలు వైపు మళ్లించేందుకు ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో వెళ్లి వారిని చైతన్య వంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో మండల నాయకులు అంబటి వీరాస్వామి, ఇమ్మడి గోవింద్, మల్లెల నాగమణి, చింత మౌనిక, భాగం లోకేశ్వర్‌రావు,చింత ఎల్లయ్య, ధారావత్ కై బాబు, అలువాల రామకృష్ణ, ఇస్లావత్ రాము తదితరులు ఉన్నారు.

పరికరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పో

నవతెలంగాణ-మహబూబాబాద్

అలిన్‌కో పరికరాలను సద్వినియోగపరుచుకొని విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలని జిల్లా అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ, అలిన్కో సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారంజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను దివ్యాంగులు పూర్తిస్థాయిలో వినియోగించుకోనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేసే ఉపకారణాలను పరిశీలిస్తూ దివ్యాంగ పిల్లలతో మరీ తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారిలో ఆత్మస్థైర్యం నింపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి జిల్లా సహితవిద్య కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ ఎడీ.రాజేశ్వరరావు, డీఎస్‌వో అప్పారావు, అలింకో ఇన్‌ఛార్జ్ సురుష, మోహిత్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈ ఆర్‌పీలు, దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు, పాల్గొన్నారు.

డీఏలు విడుదల చేయాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌చారి

నవతెలంగాణ-తొర్రూర్




ఉపాధ్యాయ ఉద్యోగులకు డీఏలు అందించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరాచారి అన్నారు. మంగళ వారం డివిజన్ కేంద్రంలో ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు వాయిదాల డీఏను విడుదల చేయాలని, 2023 జూలై నుండి అమలు చేయాల్సిన పీఆర్ సీని వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్, కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు హరికృష్ణ చారి, రమేష్, వెంకన్న, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉజ్వల భవిష్యత్తు

సీఐ గణేష్

నవతెలంగాణ-పెద్దవంగర:



ప్రణాళిక బద్దంగా చదివితే సమాజంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తొర్రూరు సీఐ గణేష్, ఎంఈవో బుధారపు శ్రీనివాస్, ఎంపీడీవో వేణుమాధవ్‌లు అన్నారు. చిట్యాల, పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు. చిట్యాల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ, ఎస్సై క్రాంతి కిరణ్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు ప్రధానోపాధ్యాయుడు అర్రోజు విజయ్ కుమార్‌తో కలిసి మాట్లాడారు. విద్యార్థి దశలో పదవ తరగతి అత్యంత కీలకమన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వాతి, హాస్టల్ వార్డెన్ గంట భాస్కర్, ఉపాధ్యాయులు, రాజలింగం, సదయ్య అంజయ్య, గౌరీ శంకర్, ముఖేష్, శ్రీధర్, సారయ్య, తఖీ పాషా, రమేష్, కోటేశ్వర్, సురేందర్, యాకన్న, శివకుమార్, యుగేంధర్, రమేష్, మల్లేష్, నరేష్ పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధమవ్వాలి

నవతెలంగాణ-నెక్కొండ

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, ఒత్తిడి లేకుండా సంకల్పంతో పరీక్షలకు సంసిద్ధమైతే ఆశించిన ఫలితాలు పొందుతారని ఇంపాక్ట్ ట్రైనర్ డాక్టర్ శ్రీరాములు రవిశంకర్ అన్నారు. నెక్కొండ మండలం పెద్దకోరుపోలులోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి, సంసిద్ధత, పరీక్షల విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షల ఒత్తిడిపై అపోహలను విడనాడాలని, పరీక్షలలో విజయం దిశగా ముందుకు సాగాలన్నారు. ఎల్లప్పుడూ ఆత్మవిశ్వాసంతో మంచి మార్గంలో పలువురిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. తల్లితండ్రుల ఆశయాలను పిల్లల ఆశయాలుగా చేసుకొని ముందుకు సాగి ఆదిశగా లక్ష్యం చేరుకోవాలని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ రవిశంకర్ విద్యార్థినిలకు సూచించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రజిత మాట్లాడుతూ అవగాహన సదస్సు లతో విద్యార్థినిల్లో ఆలోచనలు రేకెత్తి పరీక్షలకు సంసిద్ధులై లక్ష్యాలను చేరుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయునిలు ఇంపాక్ట్ ట్రైనర్ రవిశంకర్‌ను శాలువాతో సత్కరించారు

మృతుని కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాల్య మిత్రుడు పడిదెల రాజేశ్వర్ రావు అనారోగ్యంతో మరణించగా మంగళవారం వడ్లకొండలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు ఎం.మనోజ్ కుమార్, పర్వతగిరి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మండల నాయకులు చింతపట్ల సోమేశ్వర్‌రావు, చిన్నపాక శ్రీనివాస్, రంగు కుమార్, వడ్లకొండ మాజీ సర్పంచ్, యమడగాని రాజు యాదవ్, నాయకులు బోయినపల్లి స్వామిరావు, కరిమిళ్ల దుర్గారావు, కరిమిళ్ల శ్రీనివాస్‌రావు, కరిమిళ్ల వేణు, పుస్కురి సుమన్ రావు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మహబూబాబాద్

42శాతం బీసీ బిల్లు అసెంబ్లీ ఆమోదం పొందడం చరిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. బీసీ సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో శంతన్ రామరాజు నాయకత్వంలో మంగళవారం మహబూబాబాద్ కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం టపాసులు కాల్చి తమ ఆనందం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరే సురేందర్, మహ్మద్ నాసర్, గుగులోత్ రాములు నాయక్, రామరాజు ప్రవీణ్, టౌన్ మహిళా అధ్యక్షురాలు ఆనంతుల రాజమ్మ, బొమ్మరాజు కుమారస్వామి, సోమారపు వీరస్వామి, విద్యార్థి సంఘనేత సోమన్న, లింగోజు సరస్వతీ, గోనె శ్యామ్ రావు, లక్ష్మి నర్సింహారావు, రాపాక పద్మ, ఆవేత్ కుమార్ పటేల్, కొండి సాయికిరణ్ నేత, మార్గం శైలు సురేష్, గుగులోత్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి లోను కాకూడదు


డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా స్వేచ్ఛగా పరీక్షలు రాయాలని, ఉన్నతమైన శ్రేణి సాధించాలని డీఈవో రవీందర్ రెడ్డి అన్నారు మంగళవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల వార్షికోత్సవ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం హెచ్ రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఈవో రవీందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల జిల్లా లోనే ప్రాముఖ్యత కలిగి ఉందని, జిల్లా రాష్ట్ర స్థాయిలో ఏ పోటీలు నిర్వహించన ఈ పాఠశాల విద్యార్థులు తప్పని సరిగా బహుమతి పొందుతారని, వివిధ సబ్జెక్టు టాలెంట్ టెస్ట్ లలో కూడా బహుమతులు సాధిస్తారన్నారు. పదవతరగతి విద్యార్థులందరూ ఒత్తిడి కి లోను కాకుండా సమర్థవంతం గా రాయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్.అందించిన దాతలను అభినందించారు. ఈకార్యక్రమములో ఎంఈవో ఎస్.వెంకటేశ్వర్లు, ఎ.వెంకటేశ్వర్లు, మైస శ్రీనివాస్, పి.వీరయ్య, ఉపాధ్యాయులు ఎస్.విష్ణువర్ధన్, ఆర్.శ్రీధర్‌రెడ్డి, జి.ఉప్పలయ్య, సోహెన్ బీకే.శ్రీనివాస రావు, తిరుపతి, సతీష్‌కుమార్, శోభారాణి, సోమేశ్వర్, ఝాన్సీమల్లారెడ్డి, వెంకటేశ్వర్లు కృష్ణమూర్తి, వీరభద్రం ఎం.వెంకటేశ్వర్లు, యుంగేంధర్ కవితలు పాల్గొన్నారు.

సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో.. హెల్త్‌క్యాంపు



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలం కేంద్రంలో దీన్‌దయల్ నగర్‌కాలనీ ఎస్ఆర్ స్కూల్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం, ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు మంగళవారం నిర్వహించామని సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ బి.రమేష్ తెలిపారు. ఈ క్యాంపులో మొత్తం 138 రకాల రక్త పరీక్షలు, షుగర్, బీపీ, సాధారణ పరీక్షలు హెల్త్ క్యాంప్‌లో నిర్వహించారు. కాలనీలోని ప్రజలు అందరు సద్వినియోగపర్చుకున్నారు. ఈక్యాంపుకు ముఖ్య అతిథిగా జిల్లా హెచ్ఐవీ /ఎయిడ్స్, టీబీ, లేప్రసీ కంట్రోల్ ప్రోగ్రాం ఆఫీస్ విజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ దాదాపు 148 మందిని ఒపీ, గ్రామీణ ప్రాంతాలలో పేదల వద్దకే వచ్చి హెల్త్ క్యాంపు పరీక్షలు నిరహించటం మూలంగా వారి యొక్క స్థితి తెలుస్తుందని చెప్పారు. మీకు ఆరోగ్య పరమైన, మానసిక ఆరోగ్య పరమైన కౌన్సిలింగ్, సుఖ లైంగిక సమస్యల కోసం సంపూర్ణ సురక్ష కేంద్రంను సంప్రదించాలని కోరారు. సంపూర్ణ సురక్ష కేంద్రం యొక్క కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్, డాక్టర్ శ్రీకాంత్ , ఎఎన్ఎం సుప్రజా, ఆశ వర్కర్ పూలమ్మ , ఎస్ఎస్‌కే ఓఆర్‌డబ్ల్యూ మానస, సర్వోదయ యూత్ అర్గనైజేషన్ ఓఆర్‌డబ్ల్యూ రమాదేవి సరోజ, చిట్టమ్మ విజయ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు. .

రాజీవ్ యువ వికాసాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

గుగులోతు రమేష్ నాయక్

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగ పరుచుకోవాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువకులు తమ వివరాలను మీసేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. గత పది సంవత్సరాల నుండి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించకపోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఆరువేల కోట్లతో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం అనే పేరుతో చదువుకొని, చైతన్యం ఉన్నవారికి రూ.50 వేల నుండి రూ.నాలుగు లక్షల వరకు ఆర్థిక చేయూత ఇవ్వాలనే ఆలోచనతో ఈ స్కీంను ప్రారంభించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకొని, సద్వినియోగపరుచుకొని, సమాజానికి ఉపయోగపడే విధంగా తలెత్తుకు జీవించాలన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవతెలంగాణ-మరిపెడ

42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయడంపై మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ గాంధీ బొమ్మ దగ్గర సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్. తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు, మండల నాయకుడు బోర గంగయ్య, మైనార్టీ నాయకులు మహమ్మద్ అప్సర్, మాజీ ఎంపీటీసీ ఉప్పలయ్య గడ్డం వెంకటొరెడ్డి, కొండం దశరథ, మాలోతు బీకు నాయక్, అలువాల ఉపేందర్, గంధసిరి భిక్షపతి, బుచ్చిబాబు, శరత్, కొండయ్య, భూక్య వెంకన్న, గౌతం, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా (యూఎస్ఏ) వారి సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 26 మంది పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం కురవి మండలం నేరడ ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. .ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాపరమైన విషయాలలో చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు గత మూడు సంవత్సరాల నుండి జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను వివిధ రకాల పోటీ పరీక్షలకు అవసరమయ్యే స్టడీ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, టై బెల్టులు అదేవిధంగా ఇప్పుడు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీలో భాగంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు,పెన్సిల్స్, షార్పనర్స్,స్కెల్స్ అందించి విద్యార్థులకు నూతనోత్సాహాన్ని ఇచ్చి ప్రోత్సహిస్తున్న సంస్థను అభినందించారు. భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య సంస్థ సభ్యులు బొక్క వెంకన్న, ఉపాధ్యాయులు ఎల్ మాంజీ, వి.సుధాకర్, టి గంగ, టి.కరుణ, టి.మాధవాచారి, ఎ.శంకర్, జీకే క్రిష్ణ, ఎండీ అజ్మతుల్లీసాబేగం, జి.ప్రకాశం, ఎస్.ప్రేమ్‌కుమార్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

విద్యార్థులు తమ కలలను సహకారం చేసుకోవడానికి కృషి చేయాలని అబ్దుల్ కలాం చెప్పినటువంటి మాట ప్రకారం కలలు కంటూ ఆ కలలను సాకారం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలని ఆదర్శ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం తెలంగాణ ఆదర్శ పాఠశాల గుర్తూర్ లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణ కలిగి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని తాను అనుకున్న లక్ష్యం వైపు నడవాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు డాన్స్ పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈకార్యక్రమంలో స్వప్న, స్రవంతి, విజయలక్ష్మి, నవనీత, రజిత, రాజు, వెంకన్న లింగయ్య, బసవయ్య, నరసింహారావు, రఫీ, ప్రవీణ్ కుమార్, కోటేశ్వరరావు, ప్రవీణ్, కృష్ణ ప్రకాష్, హరికృష్ణ, మల్లయ్య యాకాంబ్రం, వరప్రసాద్, భూపాల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

18 టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-తొర్రూర్

అక్రమంగా రవాణా చేస్తున్న 18 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని సోమవారం రాత్రి పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై జి.ఉపేందర్ మంగళవారం తెలిపారు. మంగళవారం రాత్రి పెట్రోలింగ్ చేస్తుండగా రాత్రి 9 గంటల సమయంలో వెలికట్టే శివారున అనుమానస్పదంగా వెళ్తున్న లారీని ఆపి చెక్ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్నటువంటి పీడీఎస్ బియ్యం ఉన్నాయని, వెంటనే అట్టి లారీ డ్రైవర్ బొప్పిడి అరుణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకొని18 టన్నుల సుమారు రూ.4,50,000/- విలువ గల రేషన్ బియ్యన్ని స్వాధీనపర్చుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

బీఆర్ఎస్‌వీ నాయకుల ముందస్తు అరెస్ట్.

నవతెలంగాణ-సంగెం

ఉద్యమాలకు గుండెకాయ లాంటి ఉస్మానియా యూనివర్సిటీలో ర్యాలీలు ధర్నాలు, రాస్తారోకోలను నిషేధించడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పనితనానికి నిదర్శనమని బీఆర్ఎస్‌వీ నాయకుడు జున్న రాజు యాదవ్ అన్నారు. మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అసెంబ్లీ ముట్టడికి రాష్ట్ర బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో బీఆర్ఎస్‌వీ నాయకులు జున్న రాజు యాదవ్, పెండ్లి పురుషోత్తం రెడ్డి, పోశాల ప్రవీణ్ గౌడ్, చిర్ర ప్రేమ్ కుమార్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమాలకి గుండెకాయ లాంటి ఓయూలో ధర్నాలు, రాస్తారోకో, ర్యాలీలను నిషేధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ఉస్మానియా విద్యార్థుల పోరాటం, ప్రాణ త్యాగాలతోనే తెలంగాణ సాధించుకున్నాం. అలాంటి ఓయూలో ఆంక్షలు విధించడం అప్రజాస్వామికమన్నారు.

శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఎర్రబెల్లి పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి లో ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీదూడల మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధ్వజ స్తంభ ప్రతిష్ట, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు, పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, రంగు కుమార్ గౌడ్, తౌటి దేవేందర్, చిన్న మాధవరావు, వంశీరావు, స్థానిక మాజీ సర్పంచ్ మహేష్, మాజీ ఎంపీటీసీ సూర రమేష్, మాజీ ఉప సర్పంచ్ సూర అశోక్, బెల్లం బాలరాజు, నాంపల్లి సంపత్, స్థానిక నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వడ్లకొండలో ఎర్రబెల్లి పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో మంగళవారం కాటమయ్య పండుగ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు చింతపట్ల సోమేశ్వర్‌రావు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, రంగు కుమార్, మాజీ సర్పంచ్ అమడగాని రాజు, కరిమిళ్ళ దుర్గారావు, గౌడ సంఘం సభ్యులు స్థానిక నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-బయ్యారం:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సమావేశ వేడుకలను నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు. విద్యార్థులు గురువులతో వారికున్న సంబంధాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో మంచి లక్ష్యంతో ముందుకు సాగుతామని విద్యార్థులుపేర్కొన్నారు. ఉపాధ్యాయులు పిల్లలతో ఉన్న తమ స్వీయ అనుభవాలను పంచుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. దేవేంద్రాచారి, ఉపాధ్యాయులు కొంపెల్లి భిక్షం, లక్ష్మీనారాయణ, ధనుంజయ, రామేశ్వర్‌రావు, బానోతు రవీందర్‌నాయక్, వడ్డెబోయిన శ్రీనివాస్, దస్తగిరి, కొలిపాక శ్రీనివాస్, లక్ష్మయ్య, శ్రీరామ్, నజీమా, విజయ, సైదాబీ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్



శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి దేవాలయంలో కొనసాగుతున్న ఉత్సవాలు

ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి దేవాలయంలో జరుగుతున్న ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల కార్యక్రమాలలో బాగంగా మంగళవారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఎల్లమ్మ తల్లికి స్థానిక మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు, మొక్కులు చెల్లించుకున్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా వేడుకలను అంగరంగ వైభవంగా, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు, మాజీ సర్పంచ్ పంజా మహేష్, మాజీ ఎంపీటీసీ సూర రమేష్, మాజీ ఉప సర్పంచ్ సూర అశోక్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

నవతెలంగాణ-పర్వతగిరి

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జమాల్ పురం గ్రామపార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ అన్నారు మండలంలో పైలెట్ ప్రాజెక్టు లో ఎంపిక చేయబడిన జమాల్ పురం గ్రామంలో మంగళవారం ఎండీ.యాస్మిన్ ఇంటికి ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుపోసి భూమి పూజ చేశారు.ఈకార్యక్రమంలో నాయకులు బాల్లె మల్లేశం, ఖైరబోయిన సదయ్య, కారింగుల కిషన్, గోదారి నరేష్, గోదారి రాజు, అడ్డూరి సోమయ్య, ల్యాదెల్ల సదయ్య, బండి అనిల్, గూడూరి సారంగపాణి, ల్యాదెల్ల హేమంత్, ఎం.డీ. రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.